
వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తాం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


నిజామాబాద్ మేయర్ మాదే: టీపీసీసీ చీఫ్

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 360 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 15-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,







ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...

# అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవు

మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ

ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ

రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య

ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

ఇది డబల్ ఇంజన్ సర్కార్ కాదు..

## డబుల్ చీటింగ్ సర్కార్



నిరుద్యోగులను, మహిళల్ని, రైతుల్ని మోసం చేసిన బడ్జెట్. ఇది డబల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ చీటింగ్ సర్కార్.. ఇచ్చిన ఒక్క హామికి కూడా సరైన నిధులు కేటాయించకుండా.. వచ్చే ఏడాదికి మరో లక్ష కోట్ల అప్పుకు రెడీ అయిపోతున్నారు. కేవలం 20 నెలల్లో లక్షల కోట్లు అప్పులు చేశారు.

ఏపీ బడ్జెట్ అంతా అంకెల గారడీ.. అప్పుల కుప్పలా ఉందని మిగతా 2లో

హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడంతో

# ఎమ్మెల్యేలంతా హ్యాపీ

ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ

రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది

నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు

నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం సరికాదు

2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం

ఆరోగ్య సేవల మెరుగుకు సంజీవని..

ఫిబ్రవరి 16న రాష్ట్రానికి బిల్ గేట్స్

విశాఖకు గూగుల్, టీసీఎస్..

రామాయపట్నం వద్ద బీపీసీఎల్ భారీ రిఫైనరీ

నాలాగే ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు...

ప్రజలు అన్నీ గమనించి తీర్పు ఇచ్చారు: సీఎం చంద్రబాబు


గత పాలనలో భూ వివాదాలపైనే ఎక్కువ ఫిర్యాదులు అందాయన్న సీఎం

2026 నాటికి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేపడతామని వెల్లడి

తిరుపతి లడ్డూ వివాదంలోకి హెరిటేజ్‌ను లాగి బ్రాండ్ దెబ్బతీశారని ఆగ్రహం

ప్రత్యర్థిని ఆర్థికంగా దెబ్బతీయడమే ఫ్యాక్షనిస్టుల లక్ష్యమని వ్యాఖ్యలు


దేవాలయాల పవిత్రతను కాపాడతామని స్పష్టీకరణ



రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు.

రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. ఇవాళ సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సంభాషణలో అమరావతి అభివృద్ధిపైనా, మిగతా 2లో

# గాజాపై వాక్యూమ్ బాంబ్‌తో ఇజ్రాయెల్ దాడి!



గాజాలో ఇజ్రాయెల్ అత్యంత భీకరమైన 'వాక్యూమ్ బాంబ్'ను ప్రయోగించిందన్న ఆరోపణలు వెలువడ్డాయి.

'ది రెస్ట్ ఆఫ్ ది స్టోరీ' నివేదిక ప్రకారం, ఈ బాంబులు మొదట గాలిలో భారీ అగ్ని గోళాన్ని సృష్టిస్తాయి.

జెరూసలేం : గాజాలో ఇజ్రాయెల్ అత్యంత భీకరమైన 'వాక్యూమ్ బాంబ్'ను ప్రయోగించిందన్న ఆరోపణలు వెలువడ్డాయి. మిగతా 2లో







అఖండ భూమి

ఆదివారం 15-02-2026

## నేను జోక్యం చేసుకోకపోతే అది అణు యుద్ధంగా మారేది

ఒకవేళ తాను స్పందించకపోతే అది కచ్చితంగా అణుయుద్ధంగా మారేదని, టారిఫ్‌ల యుద్ధం జరిగేదని అన్నారు. ట్రంప్ ఓ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. తాను రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది యుద్ధాలకు ముగింపు పలికానని చెప్పారు. ఇందులో ఆరు యుద్ధాలు టారిఫ్‌ల బెదిరింపు వల్ల ఆగిపోయానని తెలిపారు. మాట వినకపోతే మీ ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించడంతో ఆయా దేశాలు దారికొచ్చాయని పేర్కొన్నారు. యుద్ధాల కారణంగా సామాన్య ప్రజలు మరణించడం తనకు ఎంతమాత్రం ఇష్టం లేదన్నారు. టారిఫ్‌ల భయంతో భారత్, పాకిస్తాన్‌లు యుద్ధం నిలిచివేశాయని వెల్లడించారు. ఇరుదేశాల ఘర్షణలో కనీసం 10 యుద్ధ విమానాలు నేలకూలాయని తెలియజేశారు. అయితే, అవి ఏ దేశానికి చెందినవన్న సంగతి ట్రంప్ బయటపెట్టలేదు. యుద్ధాన్ని ఆపడం ద్వారా కనీసం కోటి మందిప్రజల ప్రాణాలను ట్రంప్ రక్షించారని అప్పట్లో పాకిస్తాన్ ప్రధానమంత్రి చెప్పినట్లు గుర్తుచేశారు.

## గాజాపై వాక్యూమ్ బాంబ్‌తో ఇజ్రాయెల్ దాడి!

'ది రెస్ట్ ఆఫ్ ది స్టోరీ' నివేదిక ప్రకారం, ఈ బాంబులు మొదట గాలిలో భారీ అగ్ని గోళాన్ని సృష్టిస్తాయి. చుట్టుపక్కల గాలిని లాగటం ద్వారా ఒక రకమైన వాక్యూమ్‌ను సృష్టిస్తాయి.అనంతరం ఏర్పడే పేలుళ్ల నుంచి ఉష్ణోగ్రత 3,500 డిగ్రీలకు చేరుకుంటుంది. ఈ బాంబుల్లో అల్యూమినియం, మెగ్నీషియం వంటి మూలకాలు.. కొన్ని సెకన్లలో మానవ శరీరాల్ని కాల్చేస్తాయి. అందువల్లే ఇజ్రాయెల్ దాడుల్లో చాలా మృతదేహాలు కనపడటం లేదని, 3,500 మందికిపైగా పౌరుల ఆచూకీ గల్లంతైందని పేర్కొంటున్నారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు పరుగు

'జగన్ పాలనలో అసెంబ్లీలో బూతులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని డీగ్రేడ్ చేశారు. గత పాలకుల అరాచకాలకు, బెదిరింపులకు పరిశ్రమలు వెళ్లిపోయాయి. వికృత రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని అత్యంత అద్భుతమైన విధానంతో అభివృద్ధి పథంలోకి సీఎం చంద్రబాబు తీసుకువెళ్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు ప్రధాని మోదీని ఒప్పించి నిధులు తెస్తూ ఏపీ పురోభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. గవర్నర్‌ను, సభలోని సభ్యుల్ని, ఏపీ ప్రజల్ని వైసీపీ అగౌరవపరిచింది. వైసీపీ విధానాన్ని బీజేపీ తరపున ఖండిస్తున్నా. లిక్కర్‌తో పాటు శ్రీవారి లడ్డూనూ కల్తీ చేశారు. ఆలయాల్ని ధ్వంసం చేశారు. ఇలాంటి పరిస్థితి నుంచి సూపర్ ఫాస్ట్‌గా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నారు.

## ఇది డబల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ చీటింగ్ సర్కార్

వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. నమ్మి ఓట్లేసిన ప్రజల్ని నమ్మించి మోసం చేసిన బడ్జెట్ ఇది అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగులను, మహిళల్ని, రైతుల్ని మోసం చేసిన బడ్జెట్. ఇది డబల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ చీటింగ్ సర్కార్.. ఇచ్చిన ఒక్క హామికి కూడా సరైన నిధులు కేటాయించకుండా.. వచ్చే ఏడాదికి మరో లక్ష కోట్ల అప్పుకు రెడీ అయిపోతున్నారు. కేవలం 20 నెలల్లో లక్షల కోట్లు అప్పులు చేశారు. సంపద సృష్టి అసలే లేదు అంటూ అసెంబ్లీ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల టైంలో ఊరూరా బాండ్‌లు పంచారు. వాటికీ ఈ బడ్జెట్‌కు సంబంధం ఉందా?. మోదీ, పవన్‌ను పక్కన పెట్టుకొని 164 సీట్లు తెచ్చుకొని ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదు. తల్లికి వందనంలో కోతలు పెట్టారు. ఈ బడ్జెట్‌లో కూడా అదే తీరు. ఆడబిడ్డ నిధి కింద 1500 ఇస్తామని నమ్మించి.. దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి ఇపుడు బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. 50 ఏళ్లు దాటితే పింఛన్ ఇస్తామన్నారు.. దాని ఊసు లేదు. రెండు సెంట్ల స్థలం ఇస్తామన్నారు..దానికి ఒక్క రూపాయి కేటాయించలేదు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామన్నారు.. ఈ మూడు బడ్జెట్‌లలో కేటాయింపులు లేవు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. వీటన్నిమీద కౌన్సిల్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము..

## 16 ఏళ్ల లోపు చిన్నారులకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించాలి

16 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ... చిన్నారులు సైబర్ నేరాలు, ప్రమాదకరమైన ఆన్‌లైన్ ట్రెండ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా కట్టడికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియాలో మంచి, చెడులను విశ్లేషించుకునే విచక్షణ పెద్దలకు ఉంటుందని, కానీ 16 ఏళ్ల లోపు పిల్లలకు ఆ పరిపక్వత ఉండదని నాగబాబు అన్నారు. గతంలో 'బ్లూ వేల్ చాలెంజ్' వంటి ప్రమాదకరమైన క్రీడలకు ఆకర్షితులై ఎంతోమంది చిన్నారులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం 'మెమో చాలెంజ్', 'స్కల్ బ్రేకర్ చాలెంజ్', 'ఫైర్ చాలెంజ్' వంటి ప్రాణాంతకమైన సాహసాలు పిల్లలను ఆకర్షిస్తున్నాయని, వాటికి ఆకర్షితులై కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లుగా సోషల్ మీడియాను కట్టడి చేసేందుకు కఠినమైన చట్టాలు రూపొందించాలని నాగబాబు ప్రభుత్వానికి సూచించారు. ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి పలు ఐరోపా దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ, పోలీస్, విద్యాశాఖలు సమన్వయంతో పనిచేసి సోషల్ మీడియా అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.హోం, ఐటీ, విద్యా శాఖలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో కేవలం విద్యకు సంబంధించిన సమాచారం మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ ట్యాబ్‌లలో సోషల్ మీడియా యాప్‌లను వాడకుండా పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. పాఠశాలల్లో జరిగే పేరెంట్స్-టీచర్స్ సమావేశాల్లో తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని, తద్వారా చిన్నారుల భవిష్యత్తును కాపాడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగం

ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు.యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు.సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు.భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తాం

విద్యార్థులకు అసెంబ్లీని చూసే అవకాశం కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శనివారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో స్పీకర్ మాటామంతి నిర్వహించారు. ఇప్పటివరకు 700 మందికి పైగా విద్యార్థులు అసెంబ్లీని వీక్షించారని సభాపతి తెలిపారు. మరో రెండు రోజుల్లోనే 200లకు పైగా పాఠశాలల నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.అసెంబ్లీని చూసిన కొంతమంది విద్యార్థులు.. తాము భవిష్యత్తులో ఎమ్మెల్యేలు అవుతామనే ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారని స్పీకర్ ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్లు, ఇంజినీర్లు కావడమే కాకుండా నేటితరం విద్యార్థులు రాజకీయాలపై ఆలోచించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నిజామాబాద్ మేయర్ మాదే: టీపీసీసీ చీఫ్

నిజామాబాద్ మేయర్ పీఠం తమదేనని ధీమా వ్యక్తం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్‌లో ఎంఐఎం పార్టీ.. తమకే మద్దతు ఇస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యలు చేశారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా సాక్షితో మాట్లాడుతూ.. నిజామాబాద్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ నేతనే ఉంటారు. సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డితో జరిగే సమావేశంలో హంగ్ వచ్చిన మున్సిపాలిటీల అంశంపై వ్యూహ రచన చేస్తాం. సీపీఐ నేతలతో మాట్లాడుతున్నాం. కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం. జగిత్యాలలో కాంగ్రెస్ వాళ్ళే చైర్మన్‌గా ఉంటారు. మతాన్ని రెచ్చగొట్టినా బీజేపీ ఏం సాధించలేకపోయింది. 90 శాతం గెలవాలని రూల్ ఉందా?. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఉండదు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా విజయం మాదే. మెగా గ్రేటర్ ఎన్నికలు కూడా మేమే కైవసం చేసుకుంటాం అని ధీమా వ్యక్తం చేశారు.

# హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలంతా హ్యాపీ

ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనే వారసత్వ సమస్యను కేంద్ర సహకారంతో మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు.రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు.కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు.ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు (ముఖ్యంగా దానిమ్మ) పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు.రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.పోలవరం-నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెలల్లో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు.రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# వ్యవసాయం, విద్య, వైద్య రంగాలు తిరోగమనం

ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కొత్త నినాదం వినిపిస్తోంది. అదే 'క్యాషూ.. సూట్ కేసూ.. రాజేషు.. లోకేషు..' అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ అంశాలన్నింటిపైనా సభలో గట్టిగా గొంతు వినిపించాలి. గట్టిగా పోరాడాలి. శాసనసభలో ప్రజల తరపున మన గొంతు వినిపించకూడదని ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయినప్పటికీ ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కౌన్సిల్ (శాసన మండలి)లో మనకు మంచి సంఖ్యా బలం ఉందని, ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. 'అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా సమర్థవంతంగా పోరాడతారు. మనకు శాసనసభలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్ష నేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా అంతే సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం' అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకోండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది.

**లడ్డూ వ్యవహారంపై ప్రశ్నించడాన్ని బాబు తట్టుకోలేకపోతున్నారు**

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిలపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సృష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైఎస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు.

**టీటీడీలో నెయ్యి సరఫరాకు ఒక పక్కా విధానం**

టీటీడీలో నెయ్యి సేకరణకు ఒక నిర్దిష్టమైన పటిష్ట విధానం ఉంది. నెయ్యి తెచ్చిన ట్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అక్రిడేటెడ్ ల్యాబ్ నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలి. అలా వచ్చిన ట్యాంకర్‌లోని నెయ్యిని మళ్లీ టీటీడీ కూడా పరీక్షిస్తుంది. ఆ రిపోర్టు కూడా పాజిటివ్‌గా ఉంటేనే లోపలికి పంపిస్తారు. ఇదే పద్ధతిలో నాణ్యత లేక మన హయాంలో 18 సార్లు ట్యాంకర్లు వెనక్కు పంపాం. అంతకు ముందు చంద్రబాబు హయాంలో కూడా 2014--19 మధ్య 15 ట్యాంకర్లు వెనక్కు పంపారు.

# ఈ బడ్జెట్ కేవలం అంకెలతో కూడిన పద్దుల ప్రకటన మాత్రమే కాదు

ప్రధాన అంశాలను మంత్రి సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ కేవలం అంకెలతో కూడిన పద్దుల ప్రకటన మాత్రమే కాదని, 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. మొత్తం రూ.3,32,205 కోట్ల అంచనాతో రూపొందించిన ఈ బడ్జెట్, రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లోటు రూ. 75,868 కోట్లు కాగా, రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లుగా ఉందని సభకు తెలిపారు. ఇక మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు, కేంద్ర పన్నుల వాటా రూ. 64,362 కోట్లు, పన్ను ఆదాయం రూ. 1,25,845 కోట్లు, పన్నుయేతర ఆదాయం రూ. 11,473 కోట్లుగా ఉందని పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం అనేవి రెండు చక్రాల వంటివని, వీటిని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా, సంపద సృష్టి ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు.సాగునీరు అందక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న రాయలసీమ రైతాంగానికి ఈ బడ్జెట్ అండగా నిలవనుందని మంత్రి పయ్యావుల అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, సీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. తద్వారా దశాబ్దాల కాలంగా ఉన్న రైతుల కలలను సాకారం చేస్తామని భరోసా ఇచ్చారు.ఉపాధి అవకాశాల కోసం వేచి చూస్తున్న శ్రీకాకుళం జిల్లా పట్టభద్రులకు ఈ బడ్జెట్ గుండె నిబ్బరాన్ని ఇస్తుందని, స్థానికంగానే అవకాశాలు కల్పించేలా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. కోస్తా తీరంలోని మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించేలా వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు, స్ఫూర్తినిచ్చే పథకాలను ఈ బడ్జెట్‌లో పొందుపరిచామని వెల్లడించారు.

శాఖల వారీగా కేటాయింపులు ఇలా..

- పాఠశాల విద్య: రూ.32,308 కోట్లు
- బీసీ సంక్షేమం: రూ.23,650 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖ: రూ.22,641 కోట్లు
- వైద్య ఆరోగ్య శాఖ: రూ.19,306 కోట్లు
- నీటి వనరుల శాఖ: రూ.18,223 కోట్లు
- ఇంధన శాఖ: రూ.13,934 కోట్లు
- వ్యవసాయ శాఖ: రూ.11,745 కోట్లు
- సామాజిక సంక్షేమం: రూ.11,118 కోట్లు
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు
- గ్రామీణాభివృద్ధికి: రూ.22,941 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- పరిశ్రమలకు రూ.3,161 కోట్లు
- సర్దుబాటు నిధి.. రూ.1,500 కోట్లు
- వీబీ జీ రామ్ జీకి.. రూ.8365 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు
- విశాఖ ఎకనామిక్ జోన్‌కు రూ.28,000 కోట్లు
- రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు
- పర్యావరణం, అటవీ, విజ్ఞానానికి రూ.714 కోట్లు
- పట్టణాభివృద్ధి శాఖకు రూ.14,539 కోట్లు

# ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు.మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు.రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు."మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 11.6 కిలోమీటర్ల మెట్రో లైన్ నిర్మాణానికి రూ.2,254 కోట్ల రూపాయల కేటాయింపులు చేపడుతున్నట్లు పేర్కొంది. నాలుగేళ్లలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపింది.అదే విధంగా 61 కిలోమీటర్ల మేర నోయిడా గ్రేటర్ నోయిడా మధ్య మెట్రో నెట్‌వర్క్ నిర్మాణానికి కేటాయింపులు చేపట్టనున్నట్లు తెలిపింది. రూ. లక్ష కోట్ల కేంద్ర సహాయంతో రూ. 4 లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొంది. ప్రైవేట్ సెక్టార్ సహకారంతో ఫైనాన్స్ మార్కెట్ క్రియేషన్ చేపట్టనున్నట్లు తెలిపింది. స్టార్టప్ ఇండియా ఫండ్ కోసం పదివేల కోట్ల రూపాయల కేటాయింపుతో పాటు దేశంలో రెండు లక్షల స్టార్టప్ సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. రాష్ట్రాలు, మున్సిపల్ సంస్థలకు కేంద్రం మరింతగా నిధులు సమకూర్చే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయ చిరునామా మారిపోయింది. బ్రిటీష్ కాలం నాటి సౌత్ బ్లాక్ నుంచి కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్'లోకి ప్రధాని నరేంద్ర మోదీ అడుగుపెట్టారు. ఢిల్లీని దేశ ఆధునిక రాజధానిగా మార్చి 95 ఏళ్లయిన సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయ(పీఎంఓ) నూతన భవనం సేవా తీర్థ్‌ను ప్రధాని మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఇకపై ఇక్కడి నుంచే ఆయన అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు.

# మరో మూడు నెలల్లో రెండేళ్ల పాలనను ఎన్డీయే పూర్తి చేసుకుంటున్నది

అసెంబ్లీలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి గొడవ చేయడం బాధాకరమన్నారు. ప్రతిష్ఠాత్మకమైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి బాధ్యతలు నిర్వహించిన గవర్నర్ ఎదుట వారి చేష్టలు హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడంలా ఉన్నాయని మండిపడ్డారు. మరో మూడు నెలల్లో రెండేళ్ల పాలనను ఎన్డీయే పూర్తి చేసుకుంటున్నదంటూ రాష్ట్ర ప్రజలకు, ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. "నీలో సాహసం ఉంటే దేశం అంధకారంలో ఉంటుందా..?' అని కవి శేషేంద్ర అన్నారు. ఈ వాక్యానికి నిలువెత్తు ప్రతిరూపం ప్రధాని మోదీ. ఆయన సహకారంతో రాష్ట్రం ముందుకుపోతోంది. గవర్నర్ ప్రసంగం ప్రేరణను అందించింది. రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసింది. 'వికసిత్ భారత్'లో భాగంగా 'వికసిత్ ఆంధ్రప్రదేశ్'ను సాధించాలనే గవర్నర్ పిలుపు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలి. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకూ చేరాలని మాజీ ప్రధాని వాజపేయి ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచింది. సామాజిక పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ.2,738 కోట్లను పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రూ.10 వేల కోట్ల నిధులను 'తల్లికి వందనం' కోసం అందిస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశాం. అన్నం పెట్టే రైతాంగాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వారి నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన రూ.1674 కోట్లను ఎగ్గొట్టింది. ఆ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది" అని పవన్ కల్యాణ్ వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..'కౌలు రైతుల కష్టాలు, కన్నీళ్లు తెలిసివాడిగా అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నా. మీ కోసం ఈ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని హామీ ఇస్తున్నా. ఉమ్మడి ఏపీలో మాజీ ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా ప్రభుత్వ ఉద్యోగుల నిరాశానిస్పృహలు నేను అర్థం చేసుకోగలను. అందువల్లే పంచాయతీ రాజ్ శాఖ బాధ్యతలు తీసుకోగానే 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాను. 77 మందికి తొలిసారి జిల్లా పరిషత్ సీఈవోలుగా పదోన్నతులు కల్పించాను. సంస్కరణలో భాగంగా 77 డీడీవో కార్యాలయాలను ప్రారంభించాం."

**'జల జీవన్'కు మళ్లీ జీవం పోశాం**

"రాష్ట్రంలో రికార్డుస్థాయిలో రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్, ఉదయగిరి నియోజకవర్గ స్కూల్ పిల్లలు తమ గ్రామాలకు రోడ్డు వేయమని కోరగా, అప్పటికప్పుడు అనుమతులు ఇచ్చాను. జాతీయ ఉపాధి హామీ నిధులతో 'అడవి తల్లి బాట' పేరుతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానం చేస్తూ, రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం ప్రారంభించి.. సగానికిపైగా పూర్తి చేశాం. కొన్ని రోడ్లకు గంటల వ్యవధిలోనే అనుమతులు ఇచ్చాను. ప్రతి ఇంటికీ కుళాయి పథకం కోసం జల్ జీవన్ మిషన్ కింద 2019-24 మధ్య కాలంలో ఏపీకి రూ.27 వేల కోట్ల మేర కేటాయించగా, గత ప్రభుత్వం రూ.4 వేల కోట్ల విలువైన పనులు మాత్రమే చేసింది. పైపులైన్ వేయడం తప్ప ఒక్క గ్రామానికీ నీరు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర నాయకత్వాన్ని అడిగి... అప్పట్లో వినియోగించుకోని రూ.23 వేల కోట్లు ఖర్చు చేసేందుకు గడువును పొడిగించుకున్నాం. ప్రతి ఇంటికీ కుళాయి అందించి తీరుతాం.ఈ పథకం కింద రూ.1,242 కోట్లతో ఉద్దానం, డోన్, పులివెందుల బహుళ గ్రామ ప్రాజెక్టులను పూర్తి చేయనున్నాం. చిత్తూరు, పల్నాడు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో వచ్చే రెండేళ్లలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టనున్నాం." అని పవన్ కల్యాణ్ అన్నారు. తన ప్రసంగంలో ఆయన మాజీ ప్రధాని వాజపేయి, మహాకవి శేషేంద్ర సహా పలువురు ప్రముఖులు, కవుల సూక్తులను, కవితా చరణాలను ఉటంకించారు.గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం లోక్ భవన్‌కు వెళ్లిన పవన్‌కు అధికారులు స్వాగతం పలికారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారిద్దరు చర్చించుకున్నారని తెలిసింది.మాట్లాడుతూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య "పెవికాల్ బంధం ఉంది. మజ్లిస్ మద్దతు లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ విజయం సాధించలేవన్నారు.

# థాంక్యూ సిఎం అంటూ ధన్యవాదాలు తెలిపిన శంఖవరం 108 ఉద్యోగులు




**శంఖవరం ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో 108 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాల పెంపు, సర్వీస్ స్లాబ్ ను అప్గ్రేడ్ చేయడాన్ని హర్షిస్తూ శంఖవరం పిహెచ్ సి పరిధిలో పనిచేస్తున్న 108 వాహనాల ఉద్యోగులు ఇఎమ్టీలు, పైలట్లు థాంక్యూ సిఎం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఉద్యోగులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపి, మాట్లాడారు. తమ ఉద్యోగులకు ప్రస్తుతం జీతానికి అదనంగా 2వేల రూపాయులను పెంచడం, 5 నుండి 10ఏళ్ళు సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడ్ నిర్ణయంతోపాటు, ఈ నెల నుండే అప్గ్రేడ్ చేసిన జీతాలను అందించడంతో 108 ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ఈ నిర్ణయాలు తమ బాధ్యతను మరింత పెంచాయని, తాము కూడా ఇదే స్ఫూర్తితో రోగులకు సత్వర సేవలు అందించేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు. మేమంతా ప్రభుత్వానికి, భవ్య కంపెనీకి మంచి పేరును తీసుకొస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 108 వాహనాల పైలట్లు రామారావు, కరణం సుధాకర్, అప్పలనాయుడు, ఇఎమ్టీలు శివ, మహేష్ పాల్గొన్నారు.

## బీపీ వ్యాధిగ్రస్తులతో వర్క్ షాప్
# నిర్వహించిన డాక్టర్ నిఖిల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామ వార్డు సచివాలయంలో శనివారం సెంటర్ ఫర్ క్రానిక్ డిసీస్ కంట్రోల్ మరియు. డి. బి. టీ. వెల్ కం ట్రస్ట్ ఇండియా లైన్స్ వారు ఆధ్వర్యంలో బీపీ వ్యాధిగ్రస్తుల తో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి డాక్టర్ నిఖిల్ విచ్చేసి భారత దేశంలో ప్రజలు అధిక రక్తపోటుతో బిపి వలన బాధపడుతున్న వారిని వ్యాధిని అదుపులో ఉంచుకోవడానికి కో డిజైన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని బిపి వ్యాధి గ్రస్తులతోనూ వారి సహాయ సహకారాలు అందించువారితోను ఆరోగ్య కార్యకర్తలతోనూ ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు బిపి ఎలా నియంత్రించుకోవాలి ఎలా పరిష్కరించుకోవాలి ఎటువంటి సవాలు ఎదుర్కోవాలి వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అంశంపై ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సి సి డి సి ప్రాజెక్ట్ ఆఫీసర్ కోతిబారి ఇక గోపి మాజీ ఎంపీటీసీ ఇట్టం శెట్టి ప్రభావతి పిన్ని రెడ్డి జోగారావు చింతకాయల శ్రీను గొల్లు రాంబాబు గది రెడ్డి నాగన్న దొర సచివాలయ సిబ్బంది గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి గ్రామంలోని డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అవగాహన

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టూరి. శ్రీ రామ్ ప్రసాద్.




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కేర్( కేర్ కమ్యూనిటీ ఫర్ ఆల్కహాల్ ఎవర్నెస్ ఎండ్ రెస్పాన్సివే ఎడ్యుకేషన్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక0గా ప్రారంభించారు.మండలంలోని పెద్దపల్లి గ్రామంలో లోని గ్రామ పంచాయతి ఆఫీస్ నందు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలందరికి డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టూరి శ్రీ రామ్ ప్రసాద్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల యొక్క అక్రమ రవాణా మరియు దుర్వినియోగం ,వాటి వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు అదే విధంగా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్- ఇన్స్పెక్టర్ శ్రీమతి ఏ.విజయ లక్ష్మి. మాట్లాడుతూ డ్రగ్స్ యొక్క అమ్మకం ,కొనుగోలు,రవాణా గురించిన సమాచారం మీకు తెలిసిన యెడల కంట్రోల్ రూమ్ నెం.14405 కి కానీ , నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి నెం. 9490455599 కి కానీ తెలియపరచాలని ఆమె తెలిపారు. సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉశీచబడతాయని ఆమె తెలిపారు. అదే విదంగా ఆ గ్రామ పెద్దలు అట్ల నాగార్జున, కేసన వెంకట నాగేశ్వర రావు ,యడవల్లి శ్రీనివాస రావు మరియు అట్ల మాణిక్య రావు గార్ల సమక్షములో అందరి చేత డ్రగ్స్ రహిత సమజాన్ని నిర్మించడానికి అందరం మా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం లో గ్రామస్తులు మరియు నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మై టీడీపీ యాప్ తో ప్రజలకు చేరువుగా ప్రభుత్వ పథకాలు



**ఆలమూరు, ఫిబ్రవరి 14(అఖండ భూమి న్యూస్):**మై టీడీపీ యాప్ ద్వారా ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని పలువురు మండల టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు దీనికి సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పౌర సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు మై టిడిపి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి బూత్ కన్వీనర్ (లీడర్ టు కేడర్)వరకు ప్రతి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చని క్యూఆర్ కోడ్ తో యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, పాలూరి గోవిందరాజు, చీపురుపల్లి గణేష్, లంక వినయ్,బోడపాటి మారుతి, వైట్ల అభి చౌదరి,చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# గోవాడ బాలకోటేశ్వర స్వామికి నాగరాజు కూరగాయలు విరాళం

తెలుగుదేశం పార్టీ యువ

నిజాంపట్నం నాగరాజు





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో కొలువైయున్న శ్రీ బాలకోటేశ్వర మహా శివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని పిట్టల వాని పాలెం మండలం అల్లూరు గ్రామం నికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజాంపట్నం నాగరాజు బాలకోటేశ్వర శాలివాహన (కుమ్మర) సేవా సంఘం ఆధ్వర్యంలో 20వేల రూపాయలు విలువ కలిగిన కూరగాయలను ఉచితంగా విరాళంగా అందజేశారు.

# కోరుకున్న వారికి కొంగు బంగారం బుగ్గ మల్లేశ్వర స్వామి

ఋషుల కాలంలో ప్రతిష్టించిన అద్భుతమైన దేవాలయం

**మాచవరం ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని అటవీ ప్రాంతంలో ప్రతిష్టించిన భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం ఎంతో విశేషమైన దేవాలయం . ఈ దేవాలయం వేలాది సంవత్సరాల నాటి పురాతన దేవాలయం అని ఆనాడు ఋషులు కాలంలో ఈ శివలింగాన్ని ప్రతిష్టించాలన్నారు. కృష్ణానది తీరాల ఈ దేవాలయం ఉండటం ఆ కృష్ణా నదిలో ఋషులు స్థానమాచరించి ఈ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో తపస్సు చేసుకునే వారిని శాసనం ద్వారా తెలిసింది. ఈ దేవాలయంలో శివలింగం పక్కనే నీటి బుగ్గ ఉండటంతో ఈ స్వామివారిని బుగ్గ మల్లేశ్వర స్వామి అని పిలుస్తారు. ఈ నీటి బుగ్గలు 365 రోజులు నీళ్లు ఉండటం అవి కూడా గాలి వెలుతురు ఎండ లేకపోయినా స్వచ్ఛంగా ఉండటంతో నిత్యం స్వామి వారి అభిషేకం కూడా ఈ నీటితోనే చేసేవారు ఆ నీటి బుగ్గలో ఎంత నీరు అయితే తీస్తామో తిరిగి మరల అంతే నీళ్లు రావడం ఆ నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం ఈ స్వామివారి విశేషం ఈ క్షేత్ర మహిమకి ఇది తార్కాణం .దేవస్థాన ఆవరణలో ఈశాన్య భాగాన రెండు నీటి కోనేరులు ఉన్నాయని. ఒకానొక సమయంలో గర్భాలయం వెనుక భాగాన ఉన్న నాగబంధం ఎంతో మహిమ వలన ఈ క్షేత్రానికి నాగదేవతలు అదృశ్య రూపంలో వచ్చి స్వామివారిని సేవించుకుంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఒకానొక సమయంలో నాగేంద్ర రూపంలో ఒక పాము వచ్చి శివలింగానికి నాగాభరణంగా ఏర్పడడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు స్వామి వారు ఎంతో మహిమగల దేవుడని ప్రతి ఒక్కరి నమ్మకం ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీశైలం మాదిరిగా రుద్దమల్లేశ్వర స్వామి ఆలయం వాయువ్యన ఎత్తైన ప్రదేశంలో భ్రమరాంబ అమ్మవారు కొలువై ఉండటం మరొక విశేషం అలాగే శివకేశవులు ఒకే చోట కొలువైనట్లుగా రామాలయ క్షేత్రం ఉండటం అలాగే ఆ క్షేత్రానికి పాలకుడుగా ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు 18వ శతాబ్దంలో మహా శివ భక్తి పారాయణాలు శివానుగ్రహ గ్రహీతలు అమరావతి సంస్థానాదిసుడైన మహారాజా శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, కామేపల్లి గ్రామ పర్యటనకు వచ్చిన సమయంలో ఆయన ఈ శివారాధన చేయకుండా ఆహారం సేవించడు అలాంటి సమయంలో బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం ఉందని తెలుసుకొని వచ్చి అక్కడ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ స్వామివారి నిత్య దీపారాధనకు నైవేద్యాలకు కొంత భూమిని అప్పగించారు సుమారు 1000 సంవత్సరాల నాటి ఈ పురాతన దేవాలయంలో ప్రతి మహాశివరాత్రి పర్వదినానప్రత్యేక అభిషేక కార్యక్రమాలు స్వామివారి కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ఆలయ శాశ్వత ధర్మకర్త మండాది హరినాథ్ బ్రదర్స్ తెలిపారు అలాగే మహాశివరాత్రి సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కమిటీ తెలిపారు







# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై శ్రీశైల మల్లన్న ఆశీస్సుల కోసమే పాదయాత్ర..!! నంద్యాల ఎం.పీ డాక్టర్. బైరెడ్డి.శబరి..!!

శ్రీశైలంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భేష్..!!

నంద్యాల జిల్లా ప్రజల బాగుకోసం అభయారణ్యంలో కాలినడకన..!

నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి.

**నందికొట్కూరు ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వంలోని భారత ప్రధాన మంత్రి నరేంద్ర. మోడీ పై,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు పై,నా నంద్యాల జిల్లా ప్రజలపై శ్రీశైల భ్రమరాంబ,మల్లికార్జున స్వామి వార్ల దీవెనలు,ఆశీస్సుల కోసం నల్లమల దట్టమైన పులుల ఆవాసమైన అభయారాణ్యంలో కాలినడకన 42 కిలోమీటర్ల దూరం లోని శ్రీశైలం వెళుతున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.శనివారం నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గం,ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ మల్లేశ్వర స్వామికీ పూజలు చేసి ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి శ్రీశైలంకు నల్లమల అరణ్యం గుండా కాలినడక మొదలు పెట్టారు.ఈ సందర్భంగా నల్లమల అడవిలోని గోసాయికట్ట శ్రీ ఆంజనేయస్వామికీ విశేషపూజల అనంతరం ఎం.పీ



డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ తాను ప్రతి ఏటా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్లమల అభయారణ్యంలో కాలినడక ద్వారా శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ,మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకుంటున్నానని,ఈ ఏడాది కూడా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ కాలినడక మొదలు పెట్టానన్నారు.శ్రీశైలంలో మొదటి రోజు శివ దీక్ష స్వాములపై పోలీసుల లాఠీ చార్జీ పై కొందరు విలేకరులు ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరిని వివరణ కోరగా,స్వాములపై లాఠీ ఛార్జ్ అనవద్దని,మొదటి రోజు అంచనాకు మించి భక్తులు శ్రీశైలం రావడం వల్ల కొంత ఇబ్బంది వస్తావమని,భక్తులను నియంత్రణ చేయడం జరిగిందని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీశైలంలో సాఫీగా స్వామి,అమ్మవార్ల దర్శనం కల్పిస్తున్నారని,మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ప్రభుత్వం బాగా ఏర్పాటు చేసిందని ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి వివరించారు.వెంకటాపురం నుంచి నల్లమల అరణ్యంలో లక్షలాది మంది శివ భక్తులు శ్రీశైలంకు కాలినడకన వెళు తున్నారని,ఈ ఏడాది నల్లమల అభయారణ్యం లో పులుల లెక్కింపు జరుగుతున్నా భక్తులకు అటవీశాఖ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసిందని,ప్రభుత్వశాఖలు,దాతలు కూడా అన్నదానం,ఉచిత వైద్యం,తాగునీటి వసతి నల్లమల అరణ్యంలో కాలినడక భక్తులకు కల్పించడం అభినందనీయం అని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.

# ఘనంగా మొట్ట మొదటి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం.సంజీవయ్య గారి 105వ జన్మదిన వేడుకలు..!!

కర్నూలు జిల్లాకు స్వర్గీయ దామోదర.సంజీవయ్య జిల్లాగా నామకరణం చేయాలి.అని డిమాండ్..!!

పట్టు వదలని విక్రమార్కుడు..దామోదరుడు...!!

దళిత తేజం.దామోదరం సంజీవయ్య

నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం..!!

కర్నూలు ఖ్యాతిని ఢిల్లీలో వినిపించిన రాజకీయ మేధావి..!!

రాష్ట్ర ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రిగా ప్రజలకు విశేష సేవలు..!!

బోనస్ సంజీవయ్య గా పూజించిన కార్మికులు..!!

దామోదరం.సంజీవయ్య 105 వ జయంతి..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో స్వర్గీయ దామోదరం.సంజీవయ్య గారి 105వ జన్మదిన వేడుకలు నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి.శివప్రసాద్ ఆధ్వర్యంలో మాల మహానాడు నాయకులు అందరూ కలిసి స్వర్గీయ దామోదరం.సంజీవయ్య గారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ దామోదరం.సంజీవయ్య నిరాడంబరుడు,స్నేహశీలి,దేశభక్తుడు,బహుజనుల పక్షపాతి,ప్రజల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు,నేరచరిత లేనివాడు,విద్యావంతుడు,కవి,రచయిత,మధుర గాయకుడు,మంచి వక్త,ఈ మేలి కలయికల ప్రతిరూపమే సంజీవయ్య ఇన్ని విశిష్టతలు కలిగి ఉండడం వల్ల ఏ రాజకీయ నేపథ్యం లేని అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రాజయోగి అని అందరితో కీర్తించబడ్డారు.భారత దేశ రాజకీయ చరిత్రలో ఆయనది చెరగని స్థానం,నీతి నిజాయితీగా నిలువుటద్దం,పల్లె నుంచి ఢిల్లీకి ఎదిగిన రాజకీయ నేత,పేదరికంలోనూ ఉన్నత విద్యనభ్యసించి సరస్వతి పుత్రుడు,ఆయన దళిత తేజం దామోదరం.సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పదవులు అలంకరించిన చివరకు ఆయన ఆస్తులు ఓ పళ్లెం,గ్లాసు,దుస్తులు మాత్రమే.నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన దామోదరం.సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.కర్నూలు సమీపంలోని పెదపాడు గ్రామానికి చెందిన వలసదారులైన మున్నేయ్య,సుంకులమ్మ దంపతులకు ఐదవ సంతానంగా దామోదరం.సంజీవయ్య జన్మించాడు.చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో అన్న,చిన్నయ్య కష్టం మీదే ఐదో తరగతి వరకు పెద్దపాడు గ్రామంలో చదివి అనంతరం కాలినడక రోజు కర్నూలుకి వచ్చి మున్సిపల్ హైస్కూల్లో 9 నుంచి పదవ తరగతి వరకు చదివారు.పేదరికం కారణంగా సంజీవయ్య ప్రాథమిక విద్యాభ్యాసం నిలకడగా ఒకచోట సాగలేదు.డిగ్రీ పట్టభద్రుడయ్యాడు మద్రాసులో న్యాయశాస్త్రం అభ్యసించారు.కోరిక ఉన్నా కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో కర్నూల్ లో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ లో కొంతకాలం గుమాస్తాగా పనిచేశారు.తర్వాత కొంతకాలం బళ్లారిలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ గా పని చేశారు.ఈ సమయంలో కూడబెట్టుకున్న సొమ్ముతో మద్రాస్ న్యాయ కళాశాలలో చేరి పట్టభద్రులయ్యారు.1952 మద్రాస్ అసెంబ్లీకి కర్నూలు నియోజకవర్గం నుంచి సంజీవ ఎన్నికయ్యారు.ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో చక్రవర్తుల రాజగోపాలాచారి మంత్రివర్గంలో చేరి నాటికి ఆయన వయసు 31 ఏళ్లు,నాటి రాజాజీ క్యాబినెట్ లో గృహ నిర్మాణం,సహకార సంస్థల,శాఖ మంత్రిగా పనిచేశారు.1953లో టంగుటూరి.ప్రకాశం పంతులు గారి మంత్రివర్గంలో కూడా సాంఘిక సంక్షేమ శాఖ,ప్రజారోగ్య శాఖ ల మంత్రిగా పనిచేశారు.అప్పటికి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది .1960లో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా దళితుడైన దామోదరం.సంజీవయ్య ముఖ్యమంత్రి కావడం దేశంలోనే ఒక సంచలనం.ప్రమాణ స్వీకారం చేసిన వాటికి ఆయన వయస్సు 38 సంవత్సరాలు మాత్రమే,అప్పటికే ముఖ్యమంత్రిగా 8 ఏళ్ల అనుభవం ఉన్న బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన,సంజీవ ముఖ్యమంత్రిగా పని చేసింది.(1960-62)రెండు సంవత్సరాలు మాత్రమే.అయినా అనేక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఉత్తరాంధ్ర ప్రజల కోసం శ్రీకాకుళం జిల్లాలోని వంశధార ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.ఈయన శంకుస్థాపన చేసిన రాయలసీమలోని గాజులదిన్నె ప్రాజెక్టు నేడు సంజీవయ్య సాగర్ గా పిలువబడుతోంది.ఈ ప్రాజెక్టు ద్వారా కోడుమూరు,డోన్,పత్తికొండ (కొంత భాగం మేరా)నియోజక వర్గాల ప్రజలకు తాగునీరు,సాగునీరు అందుతోంది.ఆత్మకూర్ లోనే వరదరాజుల స్వామి ప్రాజెక్టుకు కూడా వీరి హయాంలో శంకుస్థాపన జరిగింది.ఆ ప్రాజెక్టు ద్వారా నేడు కొన్ని వందల ఎకరాలకు సాగునీరు అందుతుంది.గుంటూరు జిల్లా పులిచింతల ప్రాజెక్టు కూడా శంకుస్థాపన చేశారు.వృద్ధాప్య పింఛను,అవినీతి నిరోధక శాఖ ఏర్పాటు కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతి కి వీరే ఆధ్యులు.దీంతో ఆయనను బోనస్ సంజీవయ్య గా పిలుస్తారు.ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఉత్తర్వులు జారీ చేశారు.చట్టాలను



సమన్వయ పరచడానికి"లా"కమిషన్ ఏర్పాటు చేశారు.అప్పటివరకు విడివిడిగా ఉన్న హైదరాబాద్,సికింద్రాబాద్ కార్పొరేషన్లను ఏకం చేసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా రూపొందించారు.హైదరాబాద్ (నాంపల్లి )ఎగ్జిబిషన్ సొసైటీ ఏర్పాటు చేసి కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల ను,సొసైటీ ద్వారా నిర్వహించేలా చేయడం కృషి ఫలితమే.అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలోని బోయలు,బలిజ,కాపులను సామాజిక జీవన స్థితిగతులను బట్టి బీసీ జాబితాలో చేర్చారు.రెండుసార్లు రాజ్యసభకు (1964,1970) ఎన్నికయ్యారు.కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవులు చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారు.రాజకీయంగా అత్యున్నతమైన పార్టీ అధ్యక్ష పదవిని రాజ్యాధికారం గా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని కేంద్రమంత్రి పదవులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయా గాని ఏనాడూ ఆయన వాటి కోసం పాకులాడి లేదు.సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలి అనే పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యపడుతుంది నిరూపించారు.ముఖ్యమంత్రిగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎన్నో పదవులు నిర్వహించిన సంజీవయ్యకు చనిపోయేనాటికి ఒక పాత ఫియట్ కార్,రూ17000 బ్యాంక్ బాలన్స్ మాత్రమే ఉంది.ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడకూడదు అన్న నియమానికి కట్టుబడ్డ సంజీవయ్యకు కనీసం సొంత ఇల్లు కూడా లేదంటే ఆయన నిజాయితీకి అర్థం చేసుకోవచ్చు.కావున కర్నూలు జిల్లాకు దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం.సంజీవయ్య నామకరణం చేయాలని మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి.శివప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షుడు ఎన్.పుల్లన్న, మాల మహానాడు సీనియర్ నాయకులు పాలమర్రి.నాగేంద్ర, పాలమర్రి.నాగరాజు, నాగభూషణం, జి.శ్రీనివాసులు,పాత్రికేయులు దక్క. జంబులయ్య,ఉషేనాలం,రామతుళ్ళ, కుమార్,పి.శ్రీనివాసులు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అంబర్ పేటలో ఘనంగా సర్పంచ్ జన్మదిన వేడుకలు

గ్రామస్తుల మధ్యలో సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ కేక్ కట్ చేసి..

అంబర్ పేట్ లో అంబరాన్ని అంటిన జన్మదిన సంబరాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** అంబర్ పేట లో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ జన్మదిన వేడుకలు శనివారం గ్రామస్తుల మధ్యలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు విశ్వాసంతో గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ గా గెలిపించినందుకు మరోసారి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తనదైన శైలిలో గ్రామం, గ్రామస్తుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసి గ్రామస్తుల రుణం తీర్చుకుంటారని అన్నారు. పదవి ఉన్నా, లేకున్నా నిరంతరం గ్రామం అభివృద్ధి చేయడం ధ్యేయంగా పనిచేయడం, అవినీతి రహిత గ్రామ అభివృద్ధిని కోరుకుంటున్న అని తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్య గౌడ్, వార్డ్ మెంబర్స్ ఫిరంగి అశోక్ ,ఈశ్వర్ గౌడ్, చంద్రారెడ్డి, బిళ్ళకుర్తి. నికిత ,నిమ్మ బాబు ,మనోజ్ ,నీల దేవరాజు , బిజెపి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, కారింగుల.నారాయణ , వడ్డే కిష్టయ్య , పులబోయిన శ్రీను ,శ్రీధర్, కారోబర్ కిషన్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది సిద్ధ రాములు, రవి ఎలుక పెల్లి పెద్దరాజయ్య, మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు.

# ప్రగల్బాలు పలికిన నాయకులు ముఖం ఎక్కడ పెట్టుకుంటారు

**ప్రతిపక్ష నాయకులను నిలదీసిన ప్రభుత్వ విప్ బీర్ల....**






**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రతిపక్ష నాయకులు ప్రజలు ఇచ్చిన తీర్పుతో ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నిలదీశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎన్నికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమభాగాలలో కొనసాగిస్తూ, ప్రజల మద్దతు పొందడం గొప్ప విషయంగా అభివర్ణించారు. పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ, ఇటీవల సర్పంచ్, నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజలు భారీగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించిన ప్రతి ఓటర్ మహాశయులకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఓటమి తప్పదని తెలిసిన యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపల్ లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుందని ప్రగల్బాలు పలికిన గొంగిడి దంపతులు ఎన్నికల ఫలితాలతో తల ఎక్కడ పెట్టుకుంటారని నిలదీశారు. 2020లో ప్రజాతీర్పునకు వ్యతిరేకంగా ఎక్స్ అఫిషియో ఓట్లతో గుట్ట చైర్మన్ పీఠాన్ని లాక్కున్న రోజునే గొంగిడి దంపతుల రాజకీయ పతనానికి బీజం పడిందని చెప్పారు. కర్మ ఎవరినీ వదిలిపెట్టదు అని అన్నారు.. అక్రమంగా కైవసం చేసుకున్న చైర్మన్ పీఠం నుండి బీఆర్ఎస్ ను ఒక్క స్థానానికి ప్రజలు తోషేశారని తెలిపారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్న ఆలేరు ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నరని స్పష్టం చేశారు. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే పతనం తప్పదన్న నానుడికి గొంగిడి దంపతుల పతనమే మంచి ఉదాహరణ అని అన్నారు. ఇప్పటికైనా గొంగిడి దంపతులు అహంకారపూరిత మాటలు మానుకోవాలని హితువు పలికారు. లేకపోతే ప్రజలే వారిని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. గత 15 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పరిణామాలను పరిశీలించి, ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజలు విశ్వాసం ఉంచారని చెప్పారు. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ, ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 90% విజయాలు సాధించడం ద్వారా ప్రజలలో ప్రజా ప్రభుత్వం పై పూర్తిస్థాయి విశ్వాసం ఉంది అనడానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం దిశగా నడిపించారని చెప్పారు. యాదాద్రి భువనగిరి ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజార్టీకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి రూపంలో అమలు చేస్తోందని కొనియాడారు. ప్రజాసేవకుడిగా ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల్లోనూ ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. వాపును చూసి బలుపు అనే నానుడి తరహాలో ముందే మేమే గెలుస్తామని అహంకారపు మాటలు మాట్లాడుతున్న వారికి ప్రజల తీర్పే చెంపపెట్టు అని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి, అక్రమ పద్ధతులతో ప్రజాస్వామ్య పీఠాన్ని అధిరోహించాలని చూసిన గొంగిడి ప్రయత్నాలను ఆలేరు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు. ఆలేరు ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అవుతాయని చెప్పారు. ఆలేరు సేవకుడిగా, మీ బిడ్డగా నిలబడిన బీర్ల అయిలయ్య ఉన్నంత వరకు మీ పార్టీలకు ఓట్లల్లో డిపాజిట్ రావడం కూడా కష్టమేనని జోష్యం చెప్పారు. నా బలం పదిమంది నాయకులు కాదు, నా కార్యకర్తల బలం, నా నాయకత్వం మీద ప్రజల విశ్వాసం, మా ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలే. సేవకుడిగా, మీ ఇంటి బిడ్డగా గడప గడపకు వెళ్లి మీ సమస్యలు తెలుసుకున్నాను అని వివరించారు, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ముందుకు సాగుతున్నామని తెలిపారు. మేమిచ్చిన హామీలు అభివృద్ధిగా మారి, నూతన పెన్షన్లు, మౌలిక వసతులు, ప్రజల సంక్షేమం అన్నింటిలో మీ బిడ్డగా, మీ సేవకుడిగా మీతోనే ఉంటాను అని అన్నారు. నా మీద నమ్మకంతో మీరు వేసే ప్రతి ఓటు ఆలేరు అభివృద్ధికి పునాది అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సిపిఐ రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, సిపిఎం నాయకులు ఎస్కే షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కామారెడ్డి మున్సిపల్ కైవసం పై శ్రీప్రధాన పార్టీల నజర్..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ పై ఎలాగైనా తమ పార్టీల జెండాలు ఎగవేయాలని ప్రధాన పార్టీలు నజర్ పెట్టాయి. కామారెడ్డి మున్సిపల్ లో మొత్తం 49 కౌన్సిలర్ల గాను కాంగ్రెస్ పార్టీకి 19, బిజెపి పార్టీకి 16,, బీఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు, మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బంధం స్థానాలతో పాటు విజయం సాధించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను తన క్యాంపుకు తరలించినట్లు అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. 49 వార్డులలో మ్యాజిక్ ఫిగర్ 26 స్థానాలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు స్వతంత్రులతో కలిసి 22 స్థానాలకు చేరింది. ఒక ఎంపీ ఓటుతో 23 స్థానాలు కు చేరింది. బిజెపికి 16 స్థానాలు ఉండగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెండు ఓట్లతో కలిపి మొత్తం 18 స్థానాలకు బలం ఉండగా, టిఆర్ఎస్కు మాత్రం 11 స్థానాలు లో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ లేదా బిజెపి పార్టీ మున్సిపల్ కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతు తప్పనిసరి అయింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ దాన కౌన్సిలర్లను హైదరాబాదుకు తరలించగా, బీఆర్ఎస్ హైదరాబాద్ సమీపంలో తరలించినట్లు సమాచారం. బిజెపి 16 మంది కౌన్సిలర్లను మహారాష్ట్రలోని నాగపూర్ కు తరలించినట్లు అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. ఎవరికి వారే ఆయా పార్టీలు మునిసిపాలు కల్వసం చేసుకుంటామని ధీమాగా ఉండి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి మరో ముగ్గురు మరో ముగ్గురు కౌన్సిలర్ ల మద్దతు అవసరం కాగా, బిజెపి పార్టీకి 8 మంది కౌన్సిలర్లు మద్దతు అవసరం ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లను మద్దతు కూడా కట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ రెండు పార్టీలకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందా? లేదా బయట నుండి బి ఆర్ ఎస్ పార్టీకి రెండు జాతీయ పార్టీలలో మద్దతు ఇస్తుందా? అనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవి గిరికి ఎవరిని వరిస్తుందో అర్థం కాక ఆయా పార్టీల శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు ఏ పార్టీకి ఎవరి మద్దతు తెలుపుతారు అనే దానిపై బయటపడే అవకాశాలు ఉన్నాయని ఆయా పార్టీల శ్రేణులు, నాయకులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పగడాల సహస్ర రెడ్డిని ఘనంగా సన్మానించిన సర్పంచ్,ఉప సర్పంచ్





**సారపాక, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఈ నెలలో ముంబైలో జరిగిన వరల్డ్ రెన్ షూ ఖాన్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేషనల్ లెవెల్ కరాటే పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన పగడాల మధుసూదన్ రెడ్డి,శ్రీవాణి దంపతుల కూతురు సహస్ర రెడ్డి సిల్వర్ మెడల్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినందున 14 వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మరియు ఉప సర్పంచ్ కన్నె దారి రమేష్ లు హాజరైనారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో రాణిస్తున్న అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగా సీఎం కప్ క్రీడలు కూడా ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో నిర్వహిస్తూ ప్రతిభ ఆధారంగా గుర్తించి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్య కారణంగా సారపాక ప్రాంత క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు.తమ పాలకవర్గం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం తరపున అందించాల్సిన సంక్షేమ పథకాలతో పాటు ప్రతి విభాగంలో తమ తోడ్పాటు ఉంటుందని అన్నారు.రాబోయే కాలంలో సారపాక ప్రాంతంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయించి ప్రతి ఒక్కరికీ ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రోత్సహించునున్నట్లు తెలిపారు.గతంలో ఉన్న పాలకవర్గం ప్రజలకు,క్రీడాకారులకు దూరంగా ఉండి వ్యక్తిగత స్వార్థంగా ఎదుగుదలను చూసుకున్నారే తప్ప సారపాక ప్రజల కోసం కానీ, వివిధ రంగాల వర్గాలకు చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సారపాక ప్రాంతం దినదిన అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరి పాత్ర ఉండే విధంగా ప్రయత్నిస్తున్నానని అన్నారు. తక్కువ సమయంలోనే అన్ని వర్గాలలోకి, అన్ని రంగాల లోకి తమ పాలకవర్గం సమన్వయంతో దూసుకు వెళ్తుందని అన్నారు . పగడాల సహస్ర రెడ్డి సారపాక ప్రాంత ప్రజానికానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నందుకు అభినందించారు ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే తన ప్రతిభను కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు వారి కోసం నా వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మరియు తన పాలకవర్గ సభ్యులతో కూడా కలిసి ప్రోత్సాహ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.అనంతరం పగడాల సహస్ర రెడ్డి తల్లిదండ్రులయిన పగడాల మధుసూదన్ రెడ్డి, శ్రీవాణి,నాయనమ్మ దేవేంద్రమ్మ, మరియు కరాటి మాస్టర్ కిరణ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ప్రసంశించారు.ఈ కార్యక్రమంలో సారపాక పట్టణ ప్రముఖులు శేశిరెడ్డి,మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, 15వ వార్డు నెంబర్ కళ్యాణి,సారపాక ప్రజలు మల్లేష్ రెడ్డి,బొడ్డు నాగరాజు, శేఖర్, సాయి,ఏంపల్లి వెంకటరెడ్డి,సోనా, జరుపల వీరమ్మ,జ్యోతి, శాంత,సునీత,అరుణ, చందు, సీతా ధనలక్ష్మి,శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి లో రెండు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ**





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పలు సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన రెండు కోట్లు రూపాయలునిధులుతో జ్యోతుల నవీన్ కుమార్ గ్రామంలో సిసి రోడ్లుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా జగనన్న కోలని లో అమ్మవారి గుడికి 180000/- వ్యయశీతో స్టీల్ కటకటాలు ఏర్పాటు చేయడం జరిగింది. వెన్నలక్ష్మి కి మూత్రపిండాలు మార్పిడి చేయడం జరిగింది. ఆమెకు సుమారు నెలకి 30 వేల రూపాయలు మందులు అవసరం అవడంతో ఆ విషయాన్ని జ్యోతుల నవీన్ గ్రహించి ఒక రెండు నెలల సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జెనిటిక్ ప్రాబ్లం వల్ల కుండల వీరబాబు కుమార్తెకు రెండు సంవత్సరాలు పాపకు డైలీ 900 రూపాయలు టాబ్లెట్ వాడవలసి వస్తుంది. ఆ పాపకు కూడా ఒక 15 రోజులకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అక్కిరెడ్డి శివ తనయుడు వయసు 8 సంవత్సరాలు మూడో తరగతి చదువుతున్నాడు ఆ అబ్బాయికి రెండు చెవులు కూడా వినిపించవు సర్జీరి చేయడానికి వయస్సు సరిపోవని పరిస్థితి బాబు స్కూల్ కి వెళ్తున్నాడు కానీ అబ్బాయి కి వినపడని లోపం వల్ల ఆ అబ్బాయికి 60 వేల రూపాయలు పెట్టి ట్రస్ట్ ద్వారా వినికిడి యంత్రాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్,ఎస్వీఎస్ అప్పలరాజు జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, బుర్రి సత్తిబాబు, దాసరి తమ్మన్న దొర, పాలూరి బోసు బాబు, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, చదరశీ చంటి బాబు, సుంకర సీతారామయ్య,కంటే రామారావు పోలినాటి ధర్మానంద కుమారి శాస్త్రి, రాయుడు శీను,రాయుడు శివ పప్పు గణేష్, ద మరుసింగ్ మధు, గుండుపల్లి సుజాత , సూరిమిల్లి సత్తిబాబు, కాకరపల్లి కామేశ్వరరావు, బిక్కిన బాబి, లంక సత్తి రాజు, మింగి చంద్ర రావు,చావ్వాకుల రాంబాబు, పోతుల త్రిమూర్తులు, పంపన లోవరాజు, మొగలవల్లి, రాయపాటి బాబురావు, కంటే వీర వెంకట రావు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

### యూపీలో బాలికలకు ఉచిత స్కూటీ

# విద్యకు వేగం ఇచ్చిన గొప్ప నిర్ణయం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాలికల విద్యను ప్రోత్సహించే దిశగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాణి లక్ష్మీబాయి స్కూటీ యోజన కింద ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు అందించేందుకు రూ.400 కోట్లు (రూపాయలు400 కేటాయించింది. ఈ పథకం ద్వారా ఉన్నత విద్య కొనసాగించే అమ్మాయిలకు ప్రయాణ సౌకర్యం సులభమవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న బాలికలకు ఇది పెద్ద ఊరటగా మారనుంది. మహిళా సాధికారత లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో మరింత మంది విద్యార్థినులకు ప్రేరణ కలిగిస్తుంది. బాలికల భద్రత, స్వావలంబన , విద్యాభివృద్ధికి ఇది శుభారంభం. యూపీ ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్న యూపీ ప్రజలు.

# రాజకీయ విరాళాల్లో 82% బీజేపీకే..!

**అత్యధిక విరాళాలు ఇచ్చిన దాతలు (2024-25)**

| దాత | విరాళం (రూ. కోట్లలో) |
|---|---|
| ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ | 2,668.46 |
| ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ | 914.97 |
| ఎలివేటెడ్ అవెన్యూ రియాల్టీ ఎల్ఎల్పీ | 500 |
| టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 308.13 |
| టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ | 217.62 |

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్ట్‌ల ద్వారా బీజేపీకి రూ. 3,157.65 కోట్లు రాజకీయ విరాళాలుగా అందాయి. ఆ ఏడాది అన్ని రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో ఇది 82.52 శాతం. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) శుక్రవారం ఓ నివేదికలో వెల్లడించింది. 20 ఎలక్టోరల్ ట్రస్ట్ సంస్థలు ఈ విరాళాలను వివిధ పార్టీలకు అందజేయగా, 5 సంస్థలు తమ వివరాలను వెల్లడించలేదని ఏడీఆర్ పేర్కొన్నది. ఆ వివరాలు కూడా బయటపడితే, బీజేపీకి వచ్చిన విరాళాలు మరింత పెరిగే అవకాశమున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కాగా.. 2018-2024 మధ్య కాలంలో రాజకీయ పార్టీలు విరాళాలను ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సేకరిస్తూ ఉండేవి. ఈ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరిలో రద్దు చేసింది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వ కాంట్రాక్టులు దక్కించుకున్న కార్పొరేట్ స ంస్థలు రాజకీయ విరాళాలు ఇవ్వడానికి ఎలక్టోరల్ ట్రస్ట్‌ల బాట పట్టాయి. ఫలితంగా అత్యధిక రాజకీయ విరాళ దాతలుగా ఎలక్టోరల్ ట్రస్టులు నిలిచా యి. వీటిల్లో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ అగ్రస్థానంలో ఉంది. ఇది 15 రాజకీయ పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,668.46 కోట్లను విరాళాలుగా ఇచ్చింది.

# పుల్వామా ఉగ్రదాడికి నేటితో ఏడేళ్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఉగ్రదాడిలో 40 మంది సిఆర్ పిఎఫ్ జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే . అమరవీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళులు.. అమరవీరులను స్మరించుకున్న ప్రధాని మోదీ.. సైనికుల సంకల్పం, దేశ సేవ ఎప్పటికీ నిలిచి ఉంటాయి.. సైనికుల త్యాగానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

# అనీమియా బాధితుడికి సకాలంలో రక్తం అందజేత

**25 వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న గడ్డమీది బాపు రావు కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ప్రైవేటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ 25 వసారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐ.వి.ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు లు 200 మందికి పైగా ఉన్నారని ఆ చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు.


# ఆలయ పరిసరాలను శుభ్రం చేయించిన పంగరెక్క





**భువనగిరి ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల నంద గుట్టలో సున్నం, లైట్స్ వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాలను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించేందుకు ఈ ఏర్పాట్లను చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్, పాండు, నరేష్, వీరేశం, పర్వతాలు, ఆలయ పూజారి, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ వనజ



**అడ్డ గూడూరు ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది బోడ చంద్రయ్య మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పూజారి వనజ సైదులు గ్రామపంచాయతీ నుండి దహన సంస్కారాల నిమిత్తం చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చంద్రయ్య మరణం తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధానాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరిగడి లోకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు నరేష్, వార్డు సభ్యులు గజ్జెల్లి రవి, పయ్యావుల వెన్నెల రమేష్, తుప్పతి జ్యోతి మల్లయ్య, బాలేముల సురేష్, పూలపల్లి రాజు, గ్రామ పుర ప్రముఖులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, చంద్రయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# తనదైన శైలిలో బిఆర్ఎస్ ను నిలువరించిన ఐలయ్య

**రాజపేట ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు, యాదగిరి గుట్ట మున్సిపా లిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం తనదైన శైలిలో కృషి చేస్తూ, బిఆర్ఎస్ సిట్టింగ్ చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, బిఆర్ఎస్ పార్టీని చావు దెబ్బ కొట్టడంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య విజయం సాధించారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో యాదగిరిగుట్ట పట్టణంలో 12 వార్డులకు గాను నాలుగు కాంగ్రెస్, నాలుగు బిఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థిగా ముగ్గురు, ఒక స్థానాన్ని సిపిఐ అభ్యర్థి కైవసం చేసుకున్నారు. గతానికి భిన్నంగా ప్రస్తుత ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 8 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, మిత్రపక్షం సిపిఐ ఒక స్థానంలో గెలిచింది. ఒకే ఒక స్థానంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించి, చావు తప్పి కన్నులతో పోయిన చందంగా గులాబీ దళం మారింది. గతంలో ఏమీలేని బిజెపి 2 స్థానాలను కైవసం చేసుకుని తమ సత్తాను చాటాయి. గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ అనైతిక పద్ధతిలో నాటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీల ఓట్లతో చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలకు ముందే మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరి గులాబీ దళాని గుగోలు మనిపించారు.....

అఖండ భూమి

ఆదివారం 15-02-2026

# ఓటమితో పొంగిపోవద్దు....

ప్రజా క్షేత్రంలో ముందుకు సాగాలి....

ఓడిన మున్సిపల్ కౌన్సిలర్లను పరామర్శించిన ఎమ్మెల్యే ఐలయ్య....




**ఆలేరు ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** ఓటమితో కుంగిపోయి, ప్రజలకు దూరం కావద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన కౌన్సిలర్ అభ్యర్థుల నివాసాలకు వెళ్లి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయిన ప్రజల అండదండ నిరంతరం ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రజాసేవలో ఓటమి, విజయాలు సహజమని తెలిపారు, పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ప్రజల కోసం పనిచేసే మనసు ఉంటే ఓటమి మనలను ఆపలదని అన్నారు. ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు....

# చైర్మన్ పదవి రేసులో కుక్కదువు....



**భువనగిరి ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్);** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కైవసం చేసుకునేందుకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు పద్మ సోమయ్య పావులు కదుపుతున్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడకు చెందిన సోమయ్య 1987 నుండి మూడుసార్లు కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన సతీమణి పద్మ మున్సిపల్ కౌన్సిలర్గా ఏడో వార్డు నుండి ఎన్నికై చైర్మన్ పదవికి పోటీలో ఉన్నారు. భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా, కాంగ్రెస్ పార్టీ కేసీల రాజకీయాలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెన్నుదన్నుగా నిలిచిన ఆయనకు చైర్మన్గా అన్ని అర్హతలు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎవరికి చైర్మన్ పదవి కట్టబెడతారో వేచి చూడాల్సిందే....

# డాక్టరేట్ అందుకున్న నరసయ్య



**హైదరాబాద్ ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధిగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల మనిషిగా చేసిన సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కు చెన్నై గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రకటించి, శనివారం నాడు అందజేసింది. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు సాధారణ జీవితం గడపడం సహజమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పదవులను అడ్డుపెట్టి, పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు...

# జిల్లా ప్రతిష్ఠ కోసం విజయం సాధించాలి

రాష్ట్ర పోలీస్ క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు ఎస్పీ పిలుపు





తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో పాల్గొనబోయే మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు జిల్లా ప్రతిష్ఠను నిలబెట్టేలా ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు. ఫిబ్రవరి 17 నుంచి హైదరాబాద్ నగరంలో ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఎస్పీ స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్‌సూట్లు, స్పోర్ట్స్ షూస్ అందజేశారు. క్రీడాకారులు కఠిన సాధనతో, సంపూర్ణ నిబద్ధతతో పోటీల్లో పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు తన వ్యక్తిగత ప్రతిభతో పాటు జిల్లా మరియు జోగులాంబ జోన్ ప్రతిష్ఠను ప్రతిబింబిస్తాడని స్పష్టం చేశారు. గెలుపు లక్ష్యంగా నిరంతర సాధన చేయాలని, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం విజయానికి మూలాధారాలని తెలిపారు. మైదానంలో చూపే ప్రతి ప్రదర్శన పోలీస్ శాఖ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంటూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధించి మహబూబ్‌నగర్ జిల్లాకు, జోగులాంబ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐలు అడ్మిన్ కృష్ణయ్య, నగేశ్, ఆర్ఎస్ఐ సత్యం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి రద్దీకి కట్టుదిట్టమైన బందోబస్తు

భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 14. అఖండ భూమి న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రధాన శివాలయాలకు భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున సమగ్ర భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయం, మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి క్షేత్రం పరిసర శివాలయం, వీరన్నపేట పెద్ద శివాలయం, పిల్లలమర్రి శివాలయం తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ సదుపాయాలు, క్యూలైన్ నిర్వహణ, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. మండల కేంద్రాల్లో కూడా భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా అదనపు పోలీస్ సిబ్బందిని నియమించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా ప్రజలకు, విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాలని ఆకాంక్షించారు.ం

# ప్రజా బలంతోనే జిల్లాలోని అన్ని స్థానాలను కైవసం చేసుకున్నాం

ప్రభుత్వ విప్ బీర్ల...







**ఆలేరు ఫిబ్రవరి 14.(అఖండభూమి న్యూస్):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతును నిన్నటికీ మరువమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభరాణి ప్రభాకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకునేందుకు ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తో పాటు అనేకమంది తిష్ట వేసినప్పటికీ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచారని అన్నారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఆలేరు అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం అసాధ్యం అని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. సునీత ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజలకు దూరంగా ఉంటూ, వారి కష్టసుఖాలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐలయ్య దాదాపు గత రెండు సంవత్సరాల కాలంలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం కావడానికి గుర్తించిన ప్రజలు ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ఏమండీ యాదగిరిగుట్టలో ఏమీ చేయలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకునేందుకు బిజెపితో లోపాయి కార్య ఒప్పందం చేసుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేమనే నిర్ణయానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు యాదగిరిగుట్టను వదిలి ఆలేరుకు అన్ని బలాలతో వచ్చి, ఆలేరును కైవసం చేసుకుంటున్నట్లు బీరాలు పలికారని చలోక్తులు విసినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని స్పష్టం చేశారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఆత్మకూర్ ఎం నుండి మోత్కూర్ వరకు రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో...



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని తుక్కాపురం గ్రామ ప్రధాన రహదారి నుండి రహీంఖాన్ పేట, కప్రాయపల్లి గ్రామాల మీదుగా మోత్కూరు వరకు రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆత్మకూర్ ఎం మండలంలోని మండలంలోని తుక్కాపురం, కప్రాయపల్లి గ్రామాల మధ్యన రోడ్డు నిర్మాణం మధ్యలో వదిలేసి, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు. సిపిఎం మండల కమిటీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎమ్మెల్యే నిధులతో రోడ్డు నిర్మాణ పనులు మంజూరు కాగా, గత మూడు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణ పనులు నత్తనడక సాగడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో నిత్యం అనేక ప్రమాదాలు జరిగి, వాహనదారులు అంగవైకల్యం పొందిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఈ మార్గంలో ఇటీవల ప్రమాదానికి గురై పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముక్తల నవీన్ ప్రాణాలు కోల్పోయారని అన్నారు. హైదరాబాదుకు సంబంధించిన ప్రయాణికులు గాయపడి, అనేక ఇబ్బందులు పొందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ మార్గం గుండా వందలాది వాహనాలు, ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారని చెప్పారు. బస్సులలో, వాహనాలలో ప్రయాణించడంలో కుదుపులకు లోనై అనేకమంది నడుములు పట్టేసిన విషయాన్ని చెప్పారు. నరక కోపంగా మారిన తుక్కాపురం స్టేజి నుండి రహీంఖాన్పేట వరకు రోడ్డు అతుకులు, గుంతలతో మారి ప్రయాణికుల వాహనాలు సైతం మరమత్తులకు లోనయ్యాయని తెలిపారు. ప్రయాణికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి రోడ్డు నిర్మాణ పనులను దక్షిణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, నాయకులు మహేష్, కె రాము, కుమార్, ఏ వెంకన్న, బుగ్గ రాములు, శ్రీశైలం, సత్తయ్య, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు....

# ఉర్దూ సాహిత్య ఆధునిక ధోరణులపై సమ్మేళనం

దోమకొండ కోటలో ఉర్దూ సమ్మేళనంకు అపూర్వ స్పందన..

సమ్మేళనంలో పాల్గొన్న రచయితలు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** దక్షిణాదిలో ఉర్దూ ఒక ప్రధానమైన భాషగా చలామణి అవుతూ ఉండేది. కామారెడ్డి జిల్లా దోమకొండ సంస్థానం పూర్వ రాజులు ఉర్దూ సాహిత్య అభివృద్ధికి ఎనలేని కృషి చేసినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దోమకొండ ఫోర్ట్ అండ్ విలేజ్ ట్రస్ట్ 2023 నుండి సంస్థానాలు వారు ఉర్దూ భాష కు అందించిన సేవలను వివరంగా తెలియజేయడం కోసం తెలుగు , ఉర్దూ సాహిత్య సదస్సులనూ నిర్వహిస్తూ రెండు భాషల యొక్క ప్రాముఖ్యతను రాబోయే తరాలకు అందించడం కోసం ప్రయత్నంలో భాగమే ఈ ఉర్దూ సాహిత్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరానికి గాను ఆధునిక ఉర్దూ సాహిత్యం తెలంగాణ వారి సేవ దీంట్లో ముఖ్యంగా ఆధునిక కవులు ,వారి రచనలు, వాటి యొక్క ప్రభావం, సమాజం పైన ఎలా ఉందని అంశాలను డాక్టర్ మీర్ అమీర్ హుస్సేన్ విలియం ప్యాటర్స్ అండ్ యూనివర్సిటీ అమెరికా నుండి వచ్చి ప్రసంగించారు. ప్రొఫెసర్ అమ్మిన తహసిన్ 20వ శతాబ్దంలో పద్య గద్య సాహిత్యల యొక్క విలువలను తెలియజేశారు. శ్రీ వినయ్ వర్మ చలనచిత్రం నటుడు ఉర్దూ నాటిక నాటకాలను తెలియజేశారు. తదుపరి డాక్టర్ ముస్తఫా కమల్ , డాక్టర్ అవదేశ్ రాణి బావ 20 శతాబ్దపు దక్కని సాహిత్యం , హాస్య వ్యంగ సాహిత్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం , పూర్వ గురు ద్వారా గజల్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కవి సమ్మేళనం లో మంజీరా కాలేజీ ఉర్దూ విభాగం విద్యార్థులు పాల్గొని వారి యొక్క వారి యొక్క కవితలని వేదికపై వర్ణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడికోట వారసుడు కామినేని అనిల్, దోమకొండ సర్పంచ్ ఐరేనీ నరసయ్య, పోర్ట్ అండ్ డెవలప్మెంట్ ప్రతినిధి బాబ్జి, నరసింహ రాజు, నేతుల గణేష్ యాదవ్, మనోజ్, విద్యార్థులు, ఆయా గ్రామాల , పట్టణాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి

- చర్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి
- వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి
- వద్దిపేట చెక్ డ్యాం త్వరితగతిన నిర్మించాలి
- బహుజనుల రాజ్యం రావాలంటే సర్వసమానత్వ పరిపాలన జరగాలంటే ప్రజలు బిఎస్పీకి అధికారం ఇవ్వాలి




**చర్ల, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** చర్ల మండలం కేంద్రంలోని బిఎస్పి చర్ల మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు అధ్యక్షతన మండలంలోని సెక్టార్ల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్ల మండలంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.నాడు ఎన్నికల సమయంలో చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని,వద్ది పేట చెక్కు డ్యామ్ నీ నిర్మిస్తామని, వరద బాధితులకు మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని,మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నో ప్రగ్భబాలు పలికారు కానీ ఇప్పటివరకు ఈ ప్రాంత అభివృద్ధి ఇచ్చిన హామీలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఒక్కటి కూడా నెరవేర్చిన పరిస్థితి లేదు కాంగ్రెస్ పార్టీకి,టిఆర్ఎస్ పార్టీలకు భద్రాచలం నియోజకవర్గం ప్రాంతాన్ని ప్రజలను అభివృద్ధి చేసి ఆలోచన ఏమాత్రం లేదని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు,కొండా చరణ్,నియోజకవర్గ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పడగల వెంకట్ , అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,పార్టీ దుమ్ముగూడం మాజీ మండల అధ్యక్షులు కొండా ప్రమోద్, దుమ్ముగూడెం మండలం ప్రధాన కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల కార్యదర్శి కొప్పుల జయసింహా, చర్ల మండల ఉపాధ్యక్షులు ఎస్కే జహీరుద్దీన్ భాష ,చర్ల మండల ప్రధాన కార్యదర్శి చాప భాస్కర్, పార్టీ మండల కోశాధికారి పంబి కుమారి పార్టీ మండల ఈసీ మెంబర్ చిట్టిమల్ల సుజాత, సెక్టార్ నాయకులు సోయం శ్రీమూర్తులు ఉప్పరగూడెం ఉపసర్పంచ్ సోయం మంగతాయి, ఉప్పరగూడెం పంచాయతీ వార్డు మెంబర్ పాయల ప్రమీల, పార్టీ నాయకులు వెంకటలక్ష్మి, కాక నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..!

గజవాహన సేవ పై శ్రీస్వామిఅమ్మవార్ల..!














శ్రీశైలం ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్): మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏడవ రోజైన శనివారం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

**గజవాహన సేవ:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ శనివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి

## ఉత్సవాల్లో పాల్గొన్న జన సేన పార్టీ ఇన్చార్జి తుమ్మల పల్లి



**జగ్గంపేట ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మురారి గ్రామంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి 108వ కళ్యాణ మహోత్సవంలో మురారి ఉప సర్పంచ్ మరియు తెలుగుదేశం యువ నాయకులు జాస్తి వసంత్ దంపతులు స్వామి వారి కల్యాణ పీటల మీద కూర్చున్నారు. జాస్తి వసంత గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో గ్రంధి సుబ్రహ్మణ్యం,తిక్కిశెట్టి రామజనేయలు, పోతుల రమణ, మందల మహేష్, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,పాలెం బాబి, గోకేడ పండు, వంశీ తదితరులు పాల్గొన్నారు

## కాట్రేనికోన నుండి కుండలేశ్వరం వరకు ఉచిత ఆటో సదుపాయం



**కాట్రేనికోన ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** దక్షిణ కాశీగా పేరు పొందిన కుండలేశ్వరం పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రి సందర్భంగా కాట్రేనికోన నుండి కుండలేశ్వరం వరకు ఉచిత ఆటో సదుపాయం ఏర్పాటు చేశామని కాట్రేనికోన శ్రీ సిద్ధార్థ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొప్పాడి విగ్నేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు కాట్రేనికోన శ్రీ సిద్ధార్థ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కుండలేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు కాట్రేనికోన నుండి కుండలేశ్వరం శివాలయం వరకు ఉచితంగా 30 ఆటోలు నడుపుతున్నట్లు ఆటో యూనియన్ నాయకులు , నేలపాటి సురేష్,పాము శ్రీనివాస రావు,కాండ్రేకుల విజయ్ కుమార్, తెలిపారు.

## బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ ఫ్రీ క్యాలెండర్ డిస్ట్రిబ్యూషన్.



**కాట్రేనికోన ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** " నాకు పుట్టినవాళ్లే. నా వారసులనుకొను, నా ఉద్యమాన్ని,నా ఉద్యమరథాన్ని ,ముందుకు తీసుకెళ్ళే వారే నానిజమైన,వారసులు అని బోధిసత్వ బాబాసాహెబ్ డా!! అంబేడ్కర్ పేర్కొన్నారు అని, బౌద్ధ మత వ్యాప్తికి ,ప్రచారం అత్యంత అవసరం అని బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు కుశల రత్నబోధి పేర్కొన్నారు. దానిలో భాగంగా ఈ రోజు అనగా ఫిబ్రవరి 14, శనివారం సాయంకాలం కాట్రేనికోన మండలం గేటు సెంటర్ లో ఉన్న డా.అంబేడ్కర్ విగ్రహం వద్ద సామాజిక చైతన్య కార్యకర్త గెల్లా రాజేంద్ర ఆధ్వర్యంలో టిబిఎస్ ఐఫ్రీ కాలెండర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్వాదులు బీర అంబేడ్కర్, గిడ్డి రత్నశ్రీ, దడాల భైరవమూర్తి, గజిని, కుంచే మోహన్, యాళ్ల దుర్గా ప్రసాద్, జొన్నాడ దొరబాబు, కొండిపర్తి వెంకటరమణ, జొన్నాడ హాసిని తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి శ్రీశైల పాదయాత్రకు..!! బీ.జే.పీ నాయకుల సంఘీభావం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం,ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దట్టమైన పులుల అభయారణ్యంలో గుండా శ్రీశైల క్షేత్రమునకు పాదయాత్రగా వెళు న్న నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరికీ శనివారం బీ.జే.పీ నాయకులు సంఘీభావం తెలిపి ఆమె వెంట పాదయాత్రలో పాల్గొన్నారు.నల్లమల అరణ్యం మధ్యలో ఉన్న చెంచుల రాజధాని పెచ్చేరువు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మధ్యాహ్నం విరామం సందర్భంగా దాతలు కాలినడకన శ్రీశైలం వెళ్లే శివ భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో భోజనం చేశారు.ధట్టమైన అడవి మధ్యలో ఉన్న పెచ్చేరువులో చెంచులు పూజల కోసం నిర్మాణంలో ఉన్న శివాలయాన్ని సందర్శించి,అక్కడ అన్నదాన ప్రదేశంలో,పాఠశాలలకు భోజన వసతులు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కల్పించి చెంచులతో కలిసి భోజనం చేశారు.భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు,కేంద్ర భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యురాలు ఆత్మకూరు మెహమాన్ షబానా,బనగానపల్లె బీ.జే.పీ అసెంబ్లీ ఇంచార్జి బి.వి సుబ్బారెడ్డి,కూటమి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి వెంట నడిచారు.

## వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో భూపాలపట్నంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



**కిర్లంపూడి, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో శ్రీ పర్వత వర్ధనీ సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో వీరంరెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,భూపాలపట్నంగ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశిబాబు మాట్లాడుతూ ఈ నెల 18 వరకు శ్రీ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.?ప్రధాన ఘట్టమైన స్వామివారి దివ్య కళ్యాణం శుక్రవారం రాత్రి 9 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు.ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన ఏలానది తీరంలో పవిత్ర స్నానాలు,ప్రత్యేక అభిషేకాలు కోలాటం ప్రదర్శనలు ఉంటాయన్నారు.?భక్తుల వినోదం కోసం ఫిబ్రవరి 14, 17 తేదీల్లో డీజే ప్రోగ్రామ్‌లు, ఫిబ్రవరి 16న 'ప్రాణ స్నేహితులు' సాంఘిక నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చివరి రోజు ఫిబ్రవరి 18న ఉదయం త్రిశూల స్నానం, రాత్రి పుష్పయాగంతో వీరంరెడ్డి సోదరులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

## గెద్దనాపల్లిలో కోటి 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జ్యోతుల నవీన్

ఘన స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ



**కిర్లంపూడి, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు.కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన సుమారు కోటి 80 లక్షల రూపాయలతో రోడ్లు,డ్రైనేజీలు కల్వర్టుల నిర్మాణానికి జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.గ్రామానికి విచ్చేసిన జ్యోతుల నవీన్ కుమార్ కు మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ,బీశెట్టి సూరిబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నీలం శ్రీను,అనుకూల శ్రీకాంత్,తూము కుమార్,చదరం చంటిబాబు,గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్,గుడాల చిట్టిబాబు,పెతకంశెట్టి మల్లారావు,మండల అభివృద్ధి అధికారి బావిశెట్టి హరికృష్ణ,పంచాయతీరాజ్ డిఈ వై ఉమాశంకర్,జేఈ పివి నారాయణ అధిక సంఖ్యలో మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల నిఘాలో బ్రహ్మగుండ క్షేత్రం...



ఆకతాయిల అల్లర్లకు పోలీసుల ప్రత్యేకమైన నిఘా..

బ్రహ్మగుండం దేవస్థానం డ్రోన్ కెమెరా నిఘాలో ఉంటుంది..

ట్రాఫిక్కు ఇబ్బందులు కలగజేస్తే చర్యలు...

భక్తులు పోలీసులకు సహకరించాలి..

సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ లు

**వెల్దుర్తి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మగుండం క్షేత్రం నందు ఆకతాయిలు అల్లర్లు సృష్టిస్తే కఠినమైన చర్యలు తప్పవని వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ లు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణమునందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. బ్రహ్మగుండం క్షేత్రం నందు ఆకతాయిలు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కర్ణ కఠోరంగా శబ్దాలు వచ్చే పీకలను ఊదిన అమ్మిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బ్రహ్మగుండం క్షేత్రానికి రాకపోకలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. బ్రహ్మగుండం క్షేత్రం నందు 100 మంది తో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. దేవస్థానం నందు ద్విచక్ర వాహనాలు ఒకవైపు, ఫోర్ వీలర్ వాహనాలు మరొకవైపు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు మరియు ఆలయ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గెద్దనాపల్లి గ్రామంలో కోటి 80 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన సుమారు కోటి 80 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్. గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరశీరెడ్డి కాశి బాబు, కిర్లంపూడి మండల అధ్యక్షులు తోట రవి, కోర్పు సాయి తేజ, జీనుమణి బాబు, తోట గాంధీ, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, చదరం చంటిబాబు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్, సూరిశెట్టి వెంకట శివ, బీశెట్టి సూరిబాబు, గుడాల చిట్టిబాబు, పెతకంశెట్టి మల్లారావు, మండల అభివృద్ధి అధికారి హరికృష్ణ, పంచాయతీరాజ్ డి ఈ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తి మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్వామా ఉగ్ర దాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళి





**జగ్గంపేట, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** బ్లాక్ డే సందర్భంగా ఈరోజు జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు గారి ఆధ్వర్యంలో పుల్వామా లో జరిగిన ఉగ్రవాదుల బాంబు దాడిలో అమరులైన 40 మంది వీర జవాన్లకు నివాళులు అర్పించి స్థానిక జే.వి.యర్ కాంప్లెక్స్ వద్ద విద్యార్థులు జవాన్ల వేషధారణలు, జాతీయ జెండాలతో ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. దేశ రక్షణలో ప్రాణాలు అర్పిస్తున్న జవాన్ల కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని,విద్యార్థులకు దేశ భక్తి భావాన్ని పెంపొందించాలని చైర్మన్ నాగబాబు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత,కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, బాలిన అరుణ దేవి, శ్రావణి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుతో మహిళా ఎమ్మెల్యేల భేటీ



**రౌతులపూడి ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఏపీ శాసనసభలోని ముఖ్య మంత్రి ఛాంబర్ లో పలువురు మహిళా ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు పాయకరావుపేట ఎమ్మెల్యే హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తుని ఎమ్మెల్యే యనమల దివ్య తదితరులు చంద్రబాబుని గౌరవపూర్వంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మహిళ ఎమ్మెల్యేలు నియోజవర్గంల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు నియోజవర్గంలో అభివృద్ధికి సంబంధించి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు

## వార్డు స్థాయి నుండి టిడిపి ని బలోపేతం చేయాలి

సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు శనివారం అడ్డతీగల మండలంలో పార్టీ స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అరకు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని అడ్డతీగల మండలంలో ఉన్న 'పాజిటివ్ బూత్‌ల'పై క్షేత్రస్థాయిలో విశ్లేషణ సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్, రంపచోడవరం వీక్ బూత్ అబ్జర్వర్ ఇళ్ల అప్పారావు చేపట్టారు మండలంలోని టీడీపీ క్యాడర్ అందరితో కలిసి, ఆయా బూత్‌లలో పార్టీకి సానుకూల ఫలితాలు రావడానికి గల కారణాలను, ప్రజల మద్దతు లభించిన తీరును క్షుణ్ణంగా చర్చించారు. కార్యకర్తల కృషి, ప్రభుత్వ విధానాలు ప్రజల్లోకి వెళ్లిన విధానంపై సమగ్ర నివేదికను తయారు చేశారు ఈ విశ్లేషణ అనంతరం రూపొందించిన పూర్తి నివేదికను మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపినట్లు ఇళ్ల అప్పారావు తెలిపారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ఇదే ఉత్సాహంతో పని చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నేతలు, బూత్ స్థాయి కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి-బొదిరెడ్డి గోపి

ఎస్సై రామలింగేశ్వరరావు,అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులతో ఏర్పాట్లు పరిశీలన



**ఏలేశ్వరం, ఫిబ్రవరి 14 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని ఏలేరు కాలువ వద్ద ఉన్న స్నానాల రేవును పట్టణ టిడిపి నాయకులు బదిరెడ్డి గోపి,ఎస్సై రామలింగేశ్వరరావు నగర పంచాయతీ కమిషనర్,స్థానిక ఎన్డిఏ కూటమి శ్రేణులు,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భగా బొదిరెడ్డి గోపి,ఎస్సై రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా రేపు ఈ స్నానాల రేవులో భారీ సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని,దానికి తగ్గట్టు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. అనంతరం సమీపంలోని ప్రసిద్ధ శివాలయం ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు.భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,వైద్య సేవలు,త్రాగునీరు వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.స్నానాల రేవులో గజ ఈతగాళ్లను టీంలుగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు.భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలలో పోలీసులు ఆధ్వర్యంలో క్రమ నియంత్రణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,ఏలేశ్వరం హాస్పిటల్ అభివృద్ధి వర్కింగ్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్,రాయుడు చిన్నా,మామిడి లలిత,బుగత శ్రీను,సామంతుల గోపి పలువురు అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్ అప్డేట్- ఇక మిగిలింది యుద్ధమే!- ఈ ఏడాదే రిలీజ్?కు ప్లాన్!

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ ఫౌజీ క్రేజీ అప్డేట్- సోషల్ మీడియాలో చక్కర్లు - కీలకమైన పార్ట్ పూర్తి!




రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి రానున్న తదుపరి సినిమా 'ఫౌజీ'. హను రాఘవపూడి దర్శకత్వంలో దేశభక్తి నేపథ్యంలో ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోంది. అయితే సినిమా అనౌన్స్? చేసినప్పటి నుంచి టైటిల్, ఫస్ట్ పోస్టర్ మినహా ఎలాంటి అప్డేట్లు రావడం లేదు. తాజాగా ఈ సినిమాపై ఇండస్ట్రీ వర్గాల్లో ఓ అప్డేట్ చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? ఫౌజీ సినిమా షూటింగ్ దాదాపు ఆఖరి దశకు చేరుకున్నట్లు తెలిసింది. కీలకమైన టాకీ పార్ట్ కూడా పూర్తయ్యిందట. ఇక కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. ఇది యుద్ధానికి సంబంధించిందట! ఈ యాక్షన్ సీన్స్?ను భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇందు కోసం దాదాపు 100 రోజుల షెడ్యూల్? ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇందులో ప్రభాస్ ఎన్ని రోజులు షూటింగ్?లో పాల్గొంటారనేది క్లారిటీ లేదు. అయితే ఈ మిగిలిన షూటింగ్?కు సంబంధించిన పనులను నిర్విరామంగా కొనసాగిస్తూ వీలైనంత త్వరగా కంప్లీట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

**రిలీజ్ అప్పుడే?**

అలాగే ఈ యాక్షన్ చిత్రీకరణ పూర్తైన తర్వాత విడుదల తేదీపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని ఇదే ఏడాది దసరాకు తీసుకొచ్చేలా సన్నాహాలు చేస్తున్నారని టాక్. ప్రభాస్ భారీ లైనప్? ప్రకారం ఈ ఏడాది రిలీజ్ చేస్తేనే కరెక్ట్ అని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఆయన ఇప్పటికే సందీప్?రెడ్డి వంగాతో స్పిరిట్ ప్రారంభించారు. ఆ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నట్లు చెప్పేశారు. ఆ తర్వాత కల్కి 2, సలార్ 2 ఉన్నాయి. అందుకే 2026లోనే ఫౌజీని థియేటర్లలోకి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. ఇందులో ప్రభాస్?ను కొత్త పాత్రలో చూడనున్నాం. ఆయన మునుపెన్నడూ కనిపించని క్యారెక్టర్? చేస్తున్నారు. గతేడాది ఆయన పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎలా ఉండనుందో క్లూ ఇచ్చారు. 'పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడు, పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు, గురువు లేని ఏకలవ్యుడు, పుట్టుకతోనే అతను ఒక యోధుడు' అని మేకర్స్ సంస్కృతంలో పేర్కొన్నారు. ఈ అప్డేట్?తో సినిమాపై భారీ స్థాయిలో హైప్ క్రియేట్ అయ్యింది.

**సినిమా రాసేందుకే ఏడాది!**

గతంలో డైరెక్టర్ హను రాఘవపూడి ఓ ఇంటర్వ్యూలో ఫౌజీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు. ఈ సినిమా స్టోరీ రాయడానికే ఆయను ఏడాది పట్టిందని అన్నారు. అయితే ఇంతవరకు చూడని స్టోరీని ఇందులో చూపించనున్నట్లు చెప్పారు. ప్రభాస్ అభిమానుల అంచనాలు తాను అందుకుంటానని చెప్పారు. థియేటర్లలో సినిమా చూసినప్పుడు ఆడియెన్స్ తప్పుకుండా సర్?ప్రైజ్ ఫీల్ అవుతారని హను అన్నారు. కాగా, ఈ సినిమా పాన్ఇండియా లెవల్?తోపాటు తెలుగు సహా హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లో రిలీజ్ కానుంది. ఇమాన్వి హీరోయిన్?గా నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు ఆయా పాత్రలు పోషిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు ప్రభాస్ స్పిరిట్ షూటింగ్?లోనూ పాల్గొంటున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసి వచ్చే ఏడాది మార్చి 05న రిలీజ్ చేయనున్నట్లు రీసెంట్?గా సందీప్?రెడ్డి ప్రకటించేశారు.



# 'మైక్ ఇస్తే అందర్నీ తిట్టేసే విశ్వక్ ఇప్పుడు మారిపోయాడు!' హీరోపై నిర్మాత కామెంట్స్

విశ్వక్ సేన్ 'ఫంకీ' సినిమా ట్రైలర్ రిలీజ్ - ఈవెంట్?లో నిర్మాత నాగవంశీ కామెంట్స్- సినిమా తప్పకుండా నవ్విస్తుందని గ్యారెంటీ ఇచ్చిన ప్రొడ్యూసర్

'సంవత్సరం కిందటితో పోలిస్తే ఇప్పుడు విశ్వక్?సేన్ మారిపోయినట్లు కనిపించడం లేదా' అని అన్నారు టాలీవుడ్ నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విశ్వక్?సేన్ లీడ్? రోల్?లో అనుదీప్ కేవీ తెరకెక్కించిన 'ఫంకీ' సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్? హైదరాబాద్?లో శనివారం సాయంత్రం గ్రాండ్?గా జరిగింది. ఈ ఈవెంట్?కు నిర్మాత నాగవంశీ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విశ్వక్? గురించి ఆయన కీలక కామెంట్స్ చేశారు.

**విశ్వక్ మారిపోయాడు!**

యంగ్ హీరో విశ్వక్?సేన్ గతంలో సినిమా ఫంక్షన్లలో కాస్త అగ్రెసివ్?గా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన సినిమా ఈవెంట్లలో లేదా ప్రెస్?మీట్?లలో విశ్వక్ స్పీచ్?లో ఫైర్ ఉండేది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో మాత్రం అలాంటిది ఎక్కడా కనిపించలేదు. చాలా కూల్?గా తన సినిమాను ప్రమోట్ చేసుకుంటున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్?లోనూ కూల్?గా కనిపించారు. ఈ విషయాన్నే నిర్మాత నాగవంశీ చెప్పారు. ఈ సినిమాలో విశ్వక్ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తారని, అస్సలు నిరాశపర్చరని అన్నారు.'సంవత్సరం క్రితం విశ్వక్?కు ఇప్పటి విశ్వక్?ను చూస్తే మారిపోయినట్టు అనిపించడం లేదా. మైక్ ఇస్తే ఇష్టమొచ్చినట్టు తిట్టేసి, ఇష్టమొచ్చినట్టు అగ్రెసివ్?గా బిహేవ్ చేసే విశ్వక్?ను కాకుండా తనలో అనుదీప్? (ఈ సినిమా డైరెక్టర్?)ను చూసినట్టు లేదు. సినిమాలో కూడా ఎవరినీ తిట్టడు. చక్కగా రెండు గంటలు మిమ్మల్ని నవ్విస్తాడు. కచ్చితంగా థియేటర్?కు వచ్చి ఎంజాయ్ చేయండి' అని విశ్వక్? గురించి మాట్లాడారు. అలాగే ఈసినిమా గురించి మాట్లాడుతూ, 'మంచి స్టోరీ, ఎమోషనల్ సీన్స్ ఊహించుకొని రాకండి. కేవలం పంచ్?లు, కామెడీ కోసమే థియేటర్?కు రండి. మూవీ తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. ఈ విషయంలో అనుదీప్ నిరాశపర్చడు. పోయినసారి మిస్?ఫైర్ అయ్యిందని అనుదీప్ ఫీల్ అవుతుంటాడు. కానీ, గతంలో జాతిరత్నాలులో నవీన్ పొలిశెట్టిలో అనుదీప్?ను ఎలా చూశారో, ఇప్పుడు విశ్వక్? కూడా అనుదీప్?లాగానే ప్రవర్తిస్తాడు. అనుదీప్ ఇంటర్వ్యూలో ఎంత కామెడీ ఉంటుందో సినిమాలో విశ్వక్? కూడా అదే స్టైల్?లో కామెడీ చేస్తాడు. థియేటర్లలో నవ్వించి ఇంటికి పంపిస్తాం ఇది' అని అన్నారు.

**అనుదీప్ తో వాదించాను**

ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సినంత కామెడీ ఉంటుందని హీరో విశ్వక్?సేన్ చెప్పారు. థియేటర్లలో సినిమా చూస్తున్న 2 గంటలు అసలు జేబులోంచి ఫోన్?లు తీయరని కాన్ఫిడెంట్?గా అన్నారు. 'సినిమా ఫుల్ కామెడీగా ఉంటుంది. ఇంకా చాలా జోకులు ఎడిటింగ్?లో పోయాయి. వాటికోసం అనుదీప్?తో నేను పోరాడా. ఫ్రెండ్స్, ఫ్యామిలతతో థియేటర్లకు రండి. కడుపుబ్బా నవ్విస్తాం' అని విశ్వక్ అన్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఫుల్ లెంగ్త్ కామెడీ జానర్గా ఈ సినిమా రూపొందింది. ఇందులో కయాదు లోహల్ హీరోయిన్?గా నటించింది. నరేశ్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈనెల 13న థియేటర్లలో సినిమా విడుదల కానుంది.





# హీరోగా అనిల్? రావిపూడి, నిర్మాతగా అలీ సినిమా కన్ఫార్మ్ అయ్యిందా

అనిల్ రావిపూడి - అలీ కాంబోలో సినిమా!- దర్శకుడిని హీరోగా చేయాలని అడిగిన అలీ- వెంటనే అడ్వాన్స్ కూడా ఇచ్చేశారుగా!

టాలీవుడ్?లో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు అనిల్? రావిపూడి. ఆయన తీసిన సినిమాలు 100 శాతం స్ట్రైక్ రేట్?తో భారీ విజయాలు సాధించడమే ఇంతటి క్రేజ్?కు కారణం. అలాంటి డైరెక్టర్?తో సినిమా తీసేందుకు చాలా మంది నిర్మాతలు క్యూ కడతారు. కానీ అందరికీ ఆ అవకాశం దక్కదు. అయితే అనిల్? రావిపూడితో సినిమా చేసే ఛాన్స్ సీనియర్ నటుడు, కమెడియన్ అలీకి దక్కింది! అయితే ఈ సినిమాలో అనిల్ రావిపూడి హీరోకాగా, అలీ ప్రొడ్యూసర్?గా డీల్ కుదిరింది! అందుకోసం అనిల్ రావిపూడి?కి, అలీ అడ్వాన్స్? కూడా ఇచ్చారు. మరి ఇదంతా ఎక్కడ జరిగింది? ఆ సినిమా ఏంటో ఇప్పుడు చూద్దాం! సీనియర్ నటుడు శివాజీ - లయ కాంబోకు టాలీవుడ్?లో విజయవంతమైన జోడీగా పేరుంది. ఈ సీనియర్లిద్దరు ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఇద్దరు లీడ్? రోల్స్?లో 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే మూవీ రానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ట్రైలర్? రిలీజ్? ఈవెంట్ శనివారం హైదరాబాద్?లో జరిగింది. ఈ ఈవెంట్?కు అనిల్? రావిపూడి, అలీ హాజరయ్యారు. ఈ క్రమంలోనే అనిల్- అలీ మధ్య సరదా సన్నివేశం జరిగింది.

**డాలర్లు అడ్వాన్స్ గా!**

ఈ ఈవెంట్?లో అనిల్?తో ఓ సినిమా నిర్మిస్తానని అలీ సరదాగా అన్నారు. దీనికి రిప్లైగా డైరెక్టర్ అనిల్? రావిపూడి, అలీని అడ్వాన్స్ ఇవ్వాల్సిందిగా కోరారు. వెంటనే అలీ ?పర్స్?లో నుంచి అమెరికన్ డాలర్లను తీసి అడ్వాన్స్?గా ఇచ్చారు. ఇదంతా అక్కడున్నవారికి నవ్వులు పూయించేలా చేసింది. అనిల్?తోపాటు జబర్దస్త్ ఫేమ్ ధన్?రాజ్, హీరోయిన్ లయకు సైతం అలీ అడ్వాన్స్? ఇచ్చారు. దీంతో స్టేజ్?పై ఉన్నవాళ్లతోపాటు ఈవెంట్?కు వచ్చిన వారంతా నవ్వుకున్నారు. అయితే, అలీ ఇచ్చిన డబ్బులను తాను హీరోగా తీసుకోలేదని, డైరెక్టర్?గానే తనతో సినిమా చేస్తానంటూ అనిల్ ఈ సంభాషణను ముగించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్?గా అవుతోంది.

అనిల్ లో హీరో లక్షణాలున్నాయి : హీరో శివాజీ

అంతకుముందు, అనిల్? రావిపూడిని ప్రశంసిస్తూ హీరో శివాజీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తాను ఆడిటోరియం లోపలికి వస్తున్నప్పుడు అనిల్ ఫొటోను చూసి, అతడిలో హీరో లక్షణాలు ఉన్నాయని, ఎప్పటికైనా అతడు హీరో అవుతాడని భావించినట్లు చెప్పారు. తమిళంలో చాలామంది డైరెక్టర్లు, హీరోలుగా చేస్తున్నారని, అనిల్? ఎందుకు హీరో అవ్వకూడదని శివాజీ అన్నారు.

నేను డైరెక్టర్ గానే కొనసాగుతా!

మరోవైపు, శివాజీ మాటలకు అనిల్? రావిపూడి సమాధానమిచ్చారు. తనకు హీరో అవ్వాలన్న ఆలోచన లేదని చెప్పారు. తన సినిమాల్లో నటించే హీరోలను ప్రేమిస్తూ, వారిని సూపర్? స్టార్?లుగా చూపించడమే తనకు ఇష్టమని, తాను అలాగే కొనసాగుతానని అన్నారు.

'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' రిలీజ్? డేట్? ఎప్పుడు

ఇదిలా ఉండగా, హీరో శివాజీ - లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. డైరెక్ట్ ఓటీటీ వేదికగా ఈ క్రైమ్ కామెడీ ప్రేక్షకులను అలరించనుంది. ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్?లో ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విడుదలకు సంబంధించిన వివరాలను ఈటీవీ విన్ ఎక్స్?లో వెల్లడించింది. కాగా, ఇప్పటికే ఎన్నో చిత్రాల్లో అలరించిన శివాజీ, లయ మరోసారి ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు రెడీ అయ్యారు. ఇందులో రోహన్, అలీ, ధన్?రాజ్, రఘుబాబు, పృథ్వీ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీలో హీరో శివాజీ, పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్ పాత్రలో సందడి చేయనున్నారు.

# మొదటి నుంచే మృణాల్ కు ఆ సమస్య ఉందట!



లైట్స్, కెమెరాలు, చప్పట్లు, ఎంతో మంది అభిమానులు.. సినీ సెలబ్రిటీ అంటే ఎవరికైనా మొదట ఇదే గుర్తొస్తుంది కానీ వాళ్లు ఆ స్థాయికి రావడానికి పడే కష్టాలు, ఇబ్బందులు, ఎదుర్కొన్న సమస్యలు ఇవేవీ కనిపించవు. ఇండస్ట్రీకి రాకముందు, రీల్ లైఫ్ కాకుండా రియల్ లైఫ్ లో ఒక్కొక్కరు ఒక్కో సమస్యను ఎదుర్కొని ఉంటే, కొంతమందికి తమలో తమకే ఒక సమస్య ఉంటుంది.

బుల్లితెర నటి నుంచి సినీ నటిగా..

టెలివిజన్ ఇండస్ట్రీ నుంచి సినీ రంగంలోకి వచ్చిన భామ మృణాల్ ఠాకూర్ జర్నీ కూడా అలాంటిదే. ఆమె కెరీర్ జర్నీ చాలా ఇన్స్పిరేషన్ కూడా. అయితే మృణాల్ ఎన్ని సినిమాలు చేసినా ఆమెకు ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టింది మాత్రం సీతారామం సినిమానే. ఆ సినిమాలో సీతగా కనిపించి, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మృణాల్.

సీతారామంతో నెక్ట్స్ లెవెల్ క్రేజ్

సీతారామం తర్వాత మృణాల్ పలు సినిమాలు చేసి, వాటితోనూ మంచి ఫలితాల్ని అందుకున్నారు. అయితే సక్సెస్ఫుల్ హీరోయిన్ గా రాణిస్తున్న మృణాల్ లో మొదటి నుంచి ఓ సమస్య ఉండేదట. అదే ఆత్మవిశ్వాసం. తనకు ముందు నుంచి కూడా ఆత్మవిశ్వాసం తక్కువని, ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతే తనకు ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు.

ఫిబ్రవరి 20న దో దివానే సెహర్ మే రిలీజ్

ఈ విషయాన్ని స్వయంగా మృణాల్ ఠాకూరే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి మృణాల్ చేసిన దో దివానే సెహర్ మే అనే సినిమా ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న మృణాల్ ఈ విషయాన్ని బయటపెట్టారు. ఇండస్ట్రీకి వచ్చిన కొంత కాలం వరకు కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని చెప్పారు.

నమ్మకముండేది కాదట

ఏ పని మొదలుపెట్టి చేస్తున్నా తనకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కాస్త తక్కువగానే ఉండేదని, ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో కూడా తాను ఏ సినిమా ఒప్పుకున్నా, ఏ పాత్ర చేస్తున్నా దాంతో పాటూ తనను కొన్ని అనుమానాలు వెంటాడేవని, ఈ పాత్రకు నేను సరిపోతానా అనే ప్రశ్న తనకు మనసులో తరచూ మెదిలేదని, రీసెంట్ గా రిలీజైన సన్ ఆఫ్ సర్దార్2 మూవీ వరకు కూడా తాను అలానే ఫీలయ్యే దాన్నని ఆమె తెలిపారు. కానీ ఇప్పుడు తనలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బాగా పెరిగిందని, కాకపోతే ఆ కాన్ఫిడెన్స్ రావడానికి తనకు చాలా టైమ్ పట్టిందని, అప్పుడప్పుడు నన్ను నేను నమ్మడానికి ఇంత టైమ్ తీసుకున్నానని అనిపిస్తుందని ఆమె చెప్పారు. అయితే ఇప్పుడు ఆత్మవిశ్వాసం పెంచుకున్న మృణాల్, దాని గురించి సరికొత్తగా చెప్తున్నారు. ఆత్మవిశ్వాసమంటే భయం లేకపోవడం కాదని, భయంతో కూడి ముందుకు సాగడం అని అంటున్నారు.

సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు.

సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు. కానీ ఆ తర్వాత పాన్ ఇండియా అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమయ్యారు. రీజనల్ మార్కెట్ లో మాత్రం తిరుగులేని నటుడాయన. దాదాపు స్టార్ హీరోలందరి చిత్రాల్లో సత్యరాజ్ భాగమవ్వాల్సిందే. తండ్రి..అన్నయ్య..తమ్ముడు సహా కథను మలుపు తిప్పే కీలక పాత్రల్లో సత్యరాజ్ కనిపిస్తుంటారు. నటుడిగా దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. నటుల మధ్య కాంపిటీషన్ ఎలా ఉన్నా? సత్యరాజ్ కు మాత్రం ఎలాంటి పోటీ లేదు. ~ాశ్రీంశీ =ముుం - లైఫ్ లో రెండు సార్లు ఆ అవకాశమొచ్చింది కొన్ని రకాల పాత్రలు పోషించాలంటే అది సత్యరాజ్ వల్ల మాత్రమే అవుతుందని మేకర్స్ బలంగా నమ్ముతారు. అందుకే ఏరికోరి మరీ సత్యరాజ్ ను సినిమాల్లో తీసుకుంటారు. పాత్రల పరంగానూ సత్యరాజ్ అంతే సెలక్టివ్ గా ఉంటారు. పెద్ద హీరో చిత్రంలో అవకాశం వచ్చిందని తొందర పడరు. నటుడిగా ఆ పాత్ర తనకెంత గుర్తింపు తె స్తుంది? అన్నది ఆలోచించే కమిట్ అవుతారు. ఆ రకమైన సెలక్షనే సత్యరాజ్ ను మిగతా నటుల నుంచి వేరు చేస్తోంది. ఇదంతా తెర ముందు సత్య రాజ్ జీవితం. తెర వెనుక మాత్రం ఆయన మనసులో చెప్పుకోలేని సమస్యలెన్నో ఉన్నాయి. ~ాశ్రీంశీ =ముుం - నైజాం మార్కెట్.. మైత్రీ ప్లాన్ మామూలుగా లేదు! గత నాలుగేళ్లగా సత్యరాజ్ ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నారు. సత్యరాజ్ సతీమణి మహేశ్వరికి మెదడులో రక్త స్రావం కావడంతో కొన్నాళ్లగా కోమాలో ఉన్నారు అన్న విషయంలో బయటకు వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా సత్యరాజ్ కుమార్తె డైటీషియన్ దివ్య సత్యరాజ్ బయట పెట్టారు. సరిగ్గా ఎనిమిదేళ్ల క్రితం సత్యారాజ్ భార్య 50 ఏళ్ల వయసులో ఓ నిర్ణయం తీసుకున్నారుట. భర్త, పిల్లలు జీవితంలో స్థిరపడిన తర్వాత ఆమె నిర్మాణంలోకి రావాలను కున్నారుట. బాగా చదువుకున్న మహిళ కావడంతో ఫ్యాషన్ తో రావాలనుకున్నారు. కానీ అప్పట్లో సాధ్యపడలేదు. దీపిక మెడలో వజ్రాల హారం ఖరీదు తెలుసా? తొలుత సత్యరాజ్ తో పెళ్లికి బంధువులు అడ్డు చెప్పారుట. అయినా సత్యరాజ్ కు మహేశ్వరి తోడుగా నిలిచారు. జీవితంలో అప్పటికే స్థిరత్వం లేకపోయినా నమ్మి వివాహం చేసుకున్నారు. అనంతరం స్థిరపడే వరకూ చేదోడు వాదోడుగా నిలబడ్డారు. ఆమె కు భర్త వైపు కుటుంబం ఎంత ఇష్టమంటే? తన కోసం కాకపోయినా అత్తింటి కోసమైనా సాధించాలనుకున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్లకు ఏకంగా అత్తగారి పేరు మీదనే నాదంబల్ ఫిల్మ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. కానీ 2020-21 లో మహేశ్వరి మెదడులో రక్తస్రావం కారణంగా కోమాలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. భార్యను సత్యరాజ్ ఎంతో ప్రేమగా చూసుకుంటారు. షూటింగ్ అయిన వెంటనే నేరుగా ఇంటికెళ్లి ఆమె పనుల్లో నిమగ్నమవుతారు.



తెర వెనుక కట్టప్ప ఫ్యామిలీ ఎమోషన్!

# కిడ్నాప్ కేసులో నోటీసులు.. మంచు విష్ణు రియాక్షన్!



మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ హీరో మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు కిడ్నాప్ కేసులో నోటీసులు పంపించడం సంచలనంగా మారింది. అయితే దీనిపై మంచు విష్ణు స్పందిస్తూ 15 రోజుల్లోగా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. వివరాలలోకి వెళ్తే.. తిరుపతిలోని మంచు మోహన్ బాబు యూనివర్సిటీలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీ వద్ద నిరసనలకు దిగారు. దీంతో అక్కడ పెద్ద రచ్చ జరిగింది. ఇక మోహన్ బాబు యూనివర్సిటీ.. ఫీజులు పేరిట విద్యార్థులను భారీగా దోచుకుంటున్నారని, ఎస్ఎఫ్ఐ నేతలు కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అవ్వడంతో మోహన్ బాబు బౌన్సర్లు ఇద్దరు విద్యార్థి నేతలను బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారని.. అందులో అక్బర్, వినోద్ లపై బౌన్సర్లు దాడులు చేశారని ఆరోపిస్తూ.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా... విద్యార్థి నేతలను కిడ్నాప్ చేశారనే ఆరోపణలతో పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన పోలీసులు ఆ కార్ ను వెంబడించి ఘటనకు కారణమైన పలువురిపై కేసుల్ని నమోదు చేసినట్లు సమాచారం. ఇందులో మోహన్ బాబు, మంచు విష్ణు, పీఆర్ఓ సతీష్ తో సహా మొత్తం 13 మందిపై ఫిబ్రవరి 3వ తేదీన కిడ్నాప్ కేసు నమోదు అయింది. ఈ క్రమంలోనే తాజాగా పోలీసులు మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం తన మూవీ షూటింగ్ లకు షెడ్యూలు ఖరారు అయిపోయిందని.. ఫిబ్రవరి 15 తర్వాత విచారణకు వస్తానని లిఖితపూర్వకంగా మంచు విష్ణు చెప్పారట. ఇక మొత్తానికి అయితే కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకి నోటీసులు రావడంతో ఆయన ఇలా స్పందించారు. ఇకపోతే ఈ కేసులో ఏ1 గా పిఆర్ఓ సతీష్, ఏ2గా మంచు విష్ణు, ఏ3గా మంచు మోహన్ బాబు పేర్లను పోలీసులు నమోదు చేశారు. ఇక మరోవైపు ఇప్పటికే మంచు మోహన్ బాబు తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ కూడా దాఖలు చేశారు మోహన్ బాబు. ముఖ్యంగా తమపై కావాలనే కొంతమంది కుట్ర పన్ని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు అని కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559